


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 20-04-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 215 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## డిప్యూటీ కలెక్టర్‌గా కిదాంబి బాధ్యతలు



విజయవాడ: బ్యాడ్మింటన్ వరల్డ్ నంబర్ వన్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ డిప్యూటీ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాంత్ ప్రతిభను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అతన్ని డిప్యూటీ కలెక్టర్ హోదాతో గౌరవించింది. గత ఏడాది విజయవాడలో నిర్వహించిన అభినందన సభలో సీఎం చంద్రబాబు నాయుడు.. శ్రీకాంత్‌ను గ్రూప్-1 సర్వీసెస్‌లో నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. స్పోర్ట్స్ కోటా కింద ఈ నియామకం చేపట్టారు.

తాజాగా డిప్యూటీ కలెక్టర్‌గా కిడాంబి బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు గొల్లపూడిలో భూ పరిపాలన కమిషనర్ అనిల్ చంద్ర నుంచి శ్రీకాంత్ నియామక పత్రాలు స్వీకరించారు. దీనిలో భాగంగా అనిల్ చంద్ర మాట్లాడుతూ.. శ్రీకాంత్ వంటి అగ్రశ్రేణి క్రీడాకారుడు తమ శాఖ పరిధిలోకి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. శ్రీకాంత్ క్రీడల్లో రాణించినట్లే ఉద్యోగంలో కూడా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఇక తన పోస్టింగ్‌పై శ్రీకాంత్ స్పందిస్తూ తనను ప్రోత్సహించిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి

తరువాయి 2లో

## వైఎస్సార్‌సీపీ ఎంపీల పోరాటం గర్వకారణం : వైఎస్ జగన్



విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధన కోసం తమ పదవులకు రాజీనామా చేసి.. ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన తమ పార్టీ ఎంపీలను కలుసుకోవడం చాలా గర్వంగా ఉందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేక హోదా పోరాటంలో భాగంగా వైఎస్సార్‌సీపీ ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వరప్రసాద్, వైఎస్ అవినాష్ రెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తమ పదవులకు రాజీనామాచేసి.. ఆమరణ నిరాహార దీక్ష చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఢిల్లీ నుంచి తిరిగొచ్చిన ఎంపీలు ప్రజాసంకల్పయాత్రలో ఉన్న పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌ను కలిసిన సంగతి తెలిసిందే. ఈ విషయమై వైఎస్ జగన్ గురువారం ట్వీట్ చేశారు. ప్రత్యేక హోదా కోసం వైఎస్సార్‌సీపీ ఎంపీలు నిస్వార్థంగా నిరాహార దీక్ష చేశారని, బలవంతంగా ఆస్పత్రులకు తరలించేవరకు అన్నాపానాలు మాని దీక్షలో ఉన్నారని ఎంపీల పోరాటాన్ని వైఎస్ జగన్ కొనియాడారు. వైఎస్సార్‌సీపీ ఎంపీల దీక్ష ప్రేరణగా నిలుస్తుందని ప్రశంసించారు.

ఏపీకి ప్రత్యేక హోదా కోసం వైఎస్సార్‌సీపీ తన పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉంటుందని, కొందరి తరహాలో ప్రజలను మోసం చేసి.. మభ్యపెట్టే డ్రామాలు ఆడబోదని పరోక్షంగా చంద్రబాబు దీక్షను ఉద్దేశించి ఆయన పేర్కొన్నారు.

## ధర్మ పోరాట దీక్షతో ఢిల్లీ దద్దరిల్లాలి

### తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కళా వెంకట్రావు



విజయవాడ: ప్రత్యేక హోదా కోసం నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టబోయే దీక్షకు అన్ని వర్గాల నుంచి మద్దతు లభిస్తోందని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కళా వెంకట్రావు తెలిపారు.

విజయవాడలో ఆయన మాట్లాడుతూ.. విజయవాడలోని మున్సిపల్ మైదానంలో ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు 12 గంటల పాటు ముఖ్యమంత్రి దీక్షలో కూర్చుంటారని తెలిపారు. ప్రత్యేక హోదా నినాదం ఢిల్లీకి వినిపించేలా ప్రజలందరూ దీక్షలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ దీక్షకు అందరూ ఆహ్వానితులేనని పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో దీక్షలు చేపడతారని.. ఆయా ప్రాంతాల ప్రజలు దీక్షలో పాల్గొని సంఘీభావం తెలపాలని కోరారు. గ్రామాల్లో డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో మహిళలు దీక్షల్లో పాల్గొంటారని తెలిపారు.

**పోరాటం ఆగదు: మంత్రి ఉమ**

విభజన చట్టంలో పేర్కొన్న హామీలు నెరవేర్చే వరకు పోరాటం ఆగదని మంత్రి దేవినేని ఉమ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి చేస్తున్న ధర్మ పోరాట దీక్ష సత్ఫలితాలు ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తాం : చంద్రబాబు

అమరావతి: హక్కుల సాధనలో రాజీలేని పోరాటం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోసారి స్పష్టం చేశారు. కేంద్రంపై పోరు ఆగదని తేల్చి చెప్పారు. వచ్చే ఎన్నికల్లో 25 ఎంపీ సీట్లలో తెలుగుదేశాన్ని గెలిపిస్తే కేంద్రంలో కీలక పాత్ర పోషించి రాష్ట్రానికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. కేంద్రంలో ఉండే ప్రభుత్వం అన్యాయం చేసింది. ఒకప్పుడు కాంగ్రెస్... ఇప్పుడు బీజేపీ. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాల్సింది కేంద్రం

తరువాయి 2లో

## చంద్రబాబు చేస్తున్న దీక్ష ఫలిస్తుంది

### తెలంగాణ కాంగ్రెస్ నేత వీహెచ్ మద్దతు



విశాఖపట్నం : ఏపీ సీఎం చంద్రబాబు చేస్తున్న దీక్షకు తెలంగాణ కాంగ్రెస్ నేత వీహెచ్ మద్దతు పలికారు. ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు విశాఖ వచ్చిన ఆయన... ఏపీ రాజకీయాలపై స్పందించారు. ప్రత్యేక హోదా, విభజన హామీలపై చంద్రబాబు చేస్తున్న దీక్ష ఫలిస్తుందని... జాతీయ స్థాయిలో మంచి ఫలితాలు వస్తాయన్నారు వీహెచ్. బాబు దీక్షతో మోదీ

తరువాయి 2లో

## సోము వీర్రాజును ఖరారు చేసిన బీజేపీ !



హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడిగా సోము వీర్రాజును పార్టీ అధినాయకత్వం నియమించినట్టు తెలుస్తోంది. ఏపీలో ప్రత్యేక హోదా పోరాటం ముమ్మరం కావడం, బీజేపీకి టీడీపీ కటీఫ్ చెప్పడం.. తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో బీజేపీ ఏపీ అధ్యక్ష పదవి నుంచి కంభంపాటి హరిబాబు తప్పుకున్న సంగతి తెలిసిందే. హరిబాబు స్థానంలో ఏపీ అధ్యక్షుడిగా సోము వీర్రాజు పేరును బీజేపీ అధిష్టానం ఖరారు చేసింది. శుక్రవారం అధికారికంగా ఈ విషయాన్ని ప్రకటించనున్నారు. పార్టీని దూకుడుగా నడిపించే వ్యూహంలో భాగంగా సోము వీర్రాజుకు అవకాశం కల్పించినట్టు తెలుస్తోంది. ఆర్ఎస్ఎస్ మూలాలు కలిగి.. పార్టీ విధేయుడిగా ఆయనకు గుర్తింపు ఉంది. అనేక ఏళ్ళుగా బీజేపీలో పనిచేస్తున్న అనుభవం కూడా కలిసివచ్చినట్టు భావిస్తున్నారు. ఏపీ బీజేపీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన హరిబాబును ఇప్పటికే జాతీయ కార్యవర్గ సభ్యునిగా అధిష్టానం నియమించిన సంగతి తెలిసిందే. బీజేపీలో

తరువాయి 2లో

## నగదు సమస్య పరిష్కారమవుతుంది

### ఎస్‌బీఐ బ్యాంకు ఛైర్మన్ రజనీష్ కుమార్



దిల్లీ: నగదు కొరతకు సంబంధించిన సమస్య నేటి నుంచి పరిష్కారమవుతుందని ఎస్‌బీఐ బ్యాంకు ఛైర్మన్ రజనీష్ కుమార్ వెల్లడించారు. ఏయే ప్రాంతాల్లో నగదు కొరత అధికంగా ఉందో ఆయా ప్రాంతాలకు డబ్బు రవాణా జరుగుతోందని డబ్బు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. డబ్బు కొరత అన్ని ప్రాంతాల్లో ఒకే రకంగా లేదని అన్నారు. తెలంగాణ, బిహార్ తదితర రాష్ట్రాల్లో సమస్య ఎక్కువగా ఉందన్నారు. ప్రస్తుతం నగదు రవాణా అవుతోందని, ఈరోజు సాయంత్రానికి ఆయా రాష్ట్రాలకు చేరుకుంటుందని ఆయన విలేకరులకు వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మధ్యప్రదేశ్, బిహార్ రాష్ట్రాల్లో అకస్మాత్తుగా నగదు వినియోగం

తరువాయి 2లో

## చంద్రయాన్-2 ప్రయోగం వాయిదా

- మరికొన్ని పరీక్షలు చేపట్టాల్సి ఉంది
- ఏడాది చివర్లో చేపడతామని ఇస్రో వెల్లడి
- చంద్రుడిపై మన దేశం చేపడుతున్న రెండవ ప్రయోగం



దిల్లీ: ప్రతిష్ఠాత్మక చంద్రయాన్-2 ప్రయోగం వాయిదా పడింది. దీన్ని ఈ నెలాఖరులో చేపట్టాలని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) తొలుత ప్రణాళికలు రచించింది. అయితే కొన్ని పరీక్షలు చేపట్టాల్సి ఉండటంతో ఈ ఏడాది చివర్లో ప్రయోగం నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వానికి ఇస్రో అధిపతి కె.శివన్ తెలియజేశారు. చంద్రయాన్-2 ప్రయోగ సన్నద్ధతపై సమీక్ష నిర్వహించిన ఓ జాతీయ కమిటీ మరికొన్ని పరీక్షలను అదనంగా నిర్వహించాలని సూచించిందని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని ఇస్రో వర్గాలు వెల్లడించాయి. చంద్రుడిపై మన దేశం చేపడుతున్న ప్రయోగాల్లో చంద్రయాన్-2 రెండోది. దీనిలో భాగంగా ఓ రోవర్‌ను అక్కడకు పంపుతారు. ఇది చంద్రుడి దక్షిణ ధ్రువంవైపు దిగుతుంది. ఇక్కడ లక్షల ఏళ్లనాటి శిలలున్నట్లు అంచనాలున్నాయి. ఈ ప్రాంతంపై ఇప్పటివరకూ

తరువాయి 2లో

## బాబు దొంగదీక్ష ఎవరికోసం?

- రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయి - అంకెల గారడీ తప్ప.. అభివృద్ధి లేదు
- హోదా కోసం నాలుగేళ్ల నుంచి వైఎస్సార్ సీపీ పోరాడుతుంది
- బిజెపి, టిడిపి శకం ముగిసింది

### వైఎస్సార్ సీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ



విశాఖపట్నం: దేశంలో, రాష్ట్రంలో ప్రస్తుతం విచిత్ర పరిస్థితులున్నాయని వైఎస్సార్ సీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ అన్నారు. బ్యాంకుల్లో డబ్బుల్లేవు.. జనం ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వాల అంకెల గారడీ తప్ప.. అభివృద్ధి లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని బొత్స ధ్వజమెత్తారు.

అంతేకాక కిడ్నాప్‌లు, హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఓసారి ప్యాకేజీ అంటూ మరొకసారి హోదా అంటూ చంద్రబాబు ప్రజలను మోసం చేశారన్నారు. ప్రత్యేక హోదా కోసం గత నాలుగేళ్ల నుంచి వైఎస్సార్ సీపీ ఉద్యమాలు చేస్తుందన్నారు. ఇప్పుడు ఎన్నికలు దగ్గరపడ్డాయి కాబట్టి టీడీపీ నేతలు హోదా పేరుతో డ్రామాలాడుతున్నారని బొత్స విరుచుకుపడ్డారు. పార్లమెంట్‌లో వైఎస్సార్ సీపీ అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టింది. ముందు కాదని చెప్పినా.. ఆ తర్వాత టీడీపీ కూడా అదే దారిలోకి వచ్చింది. ఎంపీలు రాజీనామాలు చేస్తే దండగన్నారు.. నిరాహార దీక్షలు చేస్తే హేళన చేశారు. అలాంటి చంద్రబాబు ఇప్పుడు దీక్ష చేయడం ఏమనాలని బొత్స

తరువాయి 2లో





60 వేళ మంది సభ్యులు గల సింగపూర్ తెలుగు సమాజం ఎన్నికల్లో పోటీ చేసి అధ్యక్షుడిగా గెలిచిన కె.కోటి రెడ్డి విశాఖపట్నం విచ్చేసిన సందర్భంగా ఈ రోజున స్వాతి ప్రమోటర్స్ ఎండీ రమేష్ రెడ్డి ని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంలో రమేష్ రెడ్డి కోటి రెడ్డిని అభినందించి శాలువాతో సత్కరించి కోటి రెడ్డి నాయకత్వంలో సింగపూర్ లోని తెలుగు వారికి మంచి పేరు తెచ్చేలా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాలని వాటికి తమ సంస్థ పూర్తి మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు. భవిషత్తులో కోటి రెడ్డి మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

## ఘనంగా మామిడివాడ పైడిమాంబ ఉత్సవము

యలమంచిలి రూరల్ : రాంబిల్లి మండలం మామిడివాడ గ్రామలో వెలిసియున్న శ్రీశ్రీశ్రీ పైడిమాంబ అమ్మవారి ఉత్సవము గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ అమ్మవారి జాతర మూడు సంవత్సరాలకు ఒక పరాయయము ఘనంగా నిర్వహించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్, ఉత్సవ కమిటీ వారు తెలియజేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు ఉదయం 6 గంటల నుంచి భక్తులు భారీ ఎత్తున క్యూకట్టారు. అనంతరంమొక్కులు తీర్చుకున్నారు. మామిడిపాలెం గ్రామంతో పాటు కొత్తూరు, నారాయణపురం, చినకలవలాపల్లి, కట్టుపాలెం, సోమలింగపాలెం చుట్టుపక్కల వారు అందరూ వచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఉదయం నుంచి కోలాటం, తప్పెటగుళ్లు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఐఐటి యల్లపు రామతేజ పుట్టిన రోజు సందర్భంగా వారి కుటుంబం అమ్మవారిని దర్శించుకున్నారు. సిఐ విజయనాధ్ ఆధ్వర్యంలో ఎస్సై చక్రధరరావు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు.

## రాజారత్నం మృతి దళితులకు తీరని లోటు

ఆలమూరు :- ప్రముఖ న్యాయవాది, దళిత అభ్యుదయ నేత కొల్లి రాజారత్నం ఆకస్మిక మృతి పరిసర మండలాల దళితులందరికీ తీరని లోటు అని పలువురు దళిత సంఘాల నేతలు పేర్కొన్నారు. స్థానిక సమత కార్యాలయంలో మండల దళిత ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు డా॥ ఓ.రామకృష్ణ అధ్యక్షతన రాజారత్నం సంతాప సభ నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న పలువురు దళిత సంఘ నాయకులు మాట్లాడుతూ రాజారత్నం విద్యార్థి దశ నుండే దళితుల అభివృద్ధి కోసం అనేక పోరాటాలు చేసారని, ఉచిత న్యాయ సలహా కమిటీని ఏర్పాటుచేసి వారికోసం న్యాయ పోరాటం చేసిన వ్యక్తి రాజారత్నం అని పేర్కొన్నారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల దళిత ఐక్యవేదిక కన్వీనర్ కొండే రామకృష్ణ, తాళ్ల డేవిడ్, ఎమ్. రాజగోపాల్, వి.శ్యామ్, నేతల రాజారావు, దడాల చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జార్జిక్లబ్ పాలవకవర్గం ప్రమాణ స్వీకారం

అనకాపల్లి : పట్టణంలోని జార్జిక్లబ్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు మాజీ అధ్యక్షులు కొణతాల మురళీ కృష్ణ తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ సాయంత్రం నాలుగు గంటలకు జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమంలో సభ్యులందరూ పాల్గొనాలని కోరారు. ఇటీవలే జరిగిన ఎన్నికలలో అధ్యక్షులుగా కడిమిశెట్టి రాంజీ, ఉపాధ్య క్షులుగా కాండ్రేగుల అప్పారావు, కోశాధికారిగా కొణతాల గణేష్ తదితరులు గెలుపొందారని వారు ప్రమాణ స్వీకరాం చేస్తారని చెప్పారు.

## గోపాలపురంలో చలివేంద్ర ప్రారంభం

రావులపాలెం : మండల పరిధి గోపాలపురం సెంటరులో బాలాజీ లారీ ట్రాన్స్‌పోర్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్నిఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ ఆకుల రామకృష్ణ పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భముగా ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ గ్రామ ఉప సర్పంచ్, బాలాజీ లారీ ట్రాన్స్‌పోర్ట్ అధినేత అధికారి నాగు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పల్లి హరిశ్చంద్ర ప్రసాద్, అధికారి సత్యనారాయణ, తోట స్వామి, అధికారి సుబ్బారావు, పోతు సతీష్, ఓదూరి శ్రీనువాస్, మైగాపుల చిన్నకాపు, ఆకుల శివ, శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

## 60 కేజీల గంజాయి పట్టివేత

రోలుగుంట : రోలుగుంట ఎస్సై హరికృష్ణ ఆధ్వర్యంలో వడ్డిప జంక్షన్ వాహనాలు తనిఖీ చేస్తుండగా వద్ద రెండు ఆటోలు, ఒక బైక్‌లపై 60 కేజీల గంజాయి పట్టుబడింది. గంజాయితో పాటు రత్నంపేటకు చెందిన అంజూరి చినరాజుబాబు, పాయకరావుపేటకు చెందిన పెంకి శివ, గుండపల్లికి చెందిన దుంగా గోవింద్, పాయకరావుపేట చెందిన బత్తిన సాయిలను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి రెండు ఆటోలు, ఒక బైక్, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## జలయజ్ఞంతో భూములు సస్యశ్యామలం

ఆత్మకూరు : రాయల సీమలో బీడు భూములను పచ్చని పంట పొలాలుగా మార్చిన ఘనత వైఎస్ రాజ శేఖర్‌రెడ్డిదేనని వైకాపా నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు, శ్రీశైల నియోజకవర్గ బాధ్యుడు శిల్పా చక్రపాణిరెడ్డి పేర్కొ న్నారు. మండల పరిధిలోని సిద్దాపురం చెరువు వద్ద వైఎస్సార్ గంగాహారతి కార్యక్రమాన్ని నిర్వహిం చారు. జిల్లాలో అధిక శాతం పంటలు సాగవుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. పోతిరెడ్డిపాడును 44 వేల క్యూసెక్కుల విస్తీర్ణం పెంచిన ఘతన వైఎస్‌దేనన్నారు. అవుకు జలాశయం సామర్థ్యాన్ని ఒక టీఎంసీ నుంచి 4.5 టీఎంసీలకు పెంపు, అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను కుందూనది నీటి నందించి జీవనదిగా చేసినట్లు వైఎస్ ప్రారంభించిన ప్రాజెక్టులపై తెదేపా ప్రభుత్వం అధికారం చలాయిస్తోందని ఆరోపించారు. మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞంతో చేపట్టిన కార్యక్రమాల్లో మిగిలిపోయిన 10-15 శాతం పనులు చేసుకుంటూ ప్రజలకు వివరిస్తూ తెలుగుదేశం గొప్పలు చెప్పుకుంటోందన్నారు

## పద్మనాభంలో మంత్రి గంటా పింఛన్లు పంపిణీ



భీమునిపట్నం : భీమిలి నియోజక వర్గం పద్మనాభం మండలం పద్మనాభం లో మంత్రి వర్యులు గంటా.శ్రీనివాసరావు నూతన పించన్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమం లో గంటా ప్రతినిధి చిక్కాల విజయబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ కోరాడ నాగ భూషణరావు, గిడ్డంగుల శాఖ డైరెక్టర్ మణిశంకర నాయుడు, కాళ్ళ.నగేష్ ,ఎం.పి.పి. కాళ్ళ.పద్మ,జెడ్పిటిసి దామోదర రావు,జిల్లా తెలుగు మహిళాధ్యక్షురాలు కురిమిన.లీలావతి,జి గాడు వెంకటప్పడు, కర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతోనే అభివృద్ధి పథకాలు వేగవంతం

## రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం : వివిధ శాఖల మధ్య పూర్తి సమన్వయం, సహకారం ఉన్నప్పుడే ప్రభుత్వ అభివృద్ధి పథకాలు వేగంగా పూర్తి అవుతాయని రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. గురువారం నర్సీపట్నం అటవీశాఖ అతిధి గృహంలో రెవెన్యూ, పంచాయతీరాజ్, నీటిపారుదల, రోడ్లు భవనాలు, పురపాలిక, విద్యుత్‌శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వంతెనలు, రోడ్లు జలాశయాలు కొత్తగా నిర్మించే సమయంలో లేదా వాటిని అభివృద్ధి చేస్తునప్పుడు ఇతర శాఖల ముఖ్యంగా విద్యుత్‌శాఖ, అటవీశాఖ అనుమతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. అయితే ఆయా శాఖల మధ్య సమన్వయలోపంతో పనులు నత్తనడకన సాగడం తన దృష్టికి వచ్చిందన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌పార్మర్లు తొలగించేందుకు విద్యుత్‌శాఖకు చెల్లించాల్సిన సొమ్మును వెంటనే తెలియజేయాలన్నారు. జాప్యం కారణంగా కోట్లాది రూపాయలు వృధాగా ఉంటున్నాయన్నారు. నెలకొకసారి సమన్వయ సమావేశానికి ఏర్పాటు చేయాలని ఆర్డీవో సూర్యారావుకు సూచించారు. పట్టణంలో శ్రీకన్య కూడలి నుండి బలిఘట్టం వైజంక్షన్ వరకు అభివృద్ధిపరిచే రోడ్డు, పెద్ద చెరువు, ట్యాంక్‌బండ్, నియోజకవర్గంలోని నిర్మాణంలో జాప్యం జరుగుతున్న రోడ్ల గురించి మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం గురించి ఛీప్ ఇంజనీర్ స్థాయిలో జిల్లా కలెక్టర్ వద్ద సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. పనులు చేపట్టిన శాఖ సమస్యలను విశదీకరిస్తూ ఆర్‌డిఒలేదా జిల్లా కలెక్టర్‌కు తెలియజేయాలన్నారు. నిధులను సకాలంలో ఖర్చు చేసి అభివృద్ధి పనులను అందుబాటులో తెచ్చేందుకు వివిధ శాఖల అధికారులు అన్ని స్థాయిలోను చిత్తశుద్ధితో కృషి చేయాలనిఆదేశించారు. ఈ సమావేశంలో నర్సీపట్నం ఆర్డీవో కె.సూర్యారావు, నీటిపారుదలశాఖ ఎస్‌ఇ శశిభూషణరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లికార్జునరావు, విద్యుత్‌శాఖ ఎస్‌ఇ సూర్యప్రకాష్, ఆర్‌అండ్‌బి ఎస్‌ఇ మూర్తి, పురపాలక శాఖ రీజనల్ డైరెక్టర్ రమేష్, పంచాయతీరాజ్ ఎస్‌ఇ వేణుగోపాలరావు, ఇఇ సంపత్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, వివిధ శాఖల ఇంజనీర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

మొదటి పేజీ తరువాయి

### సోము వీర్రాజును ఖరారు చేసిన బీజేపీ !

ఫైర్‌బ్రాండ్ నేత సోము వీర్రాజు పేరొందారు. టీడీపీతో పొత్తులో ఉన్నప్పటికీ మొదటినుంచి ఆ పార్టీపై, సీఎం చంద్రబాబుపై సోము వీర్రాజు విరుచుకుపడుతున్న సంగతి తెలిసిందే. చంద్రబాబు పాలనలోని అవినీతిని, అవకతవకలను సోము వీర్రాజు ఎండగడుతూ వచ్చారు. ఈ నేపథ్యంలో టీడీపీని, చంద్రబాబును మరింత ఇరకాటంలో నెట్టేందుకు, ఏపీలో బీజేపీని బలమైన పార్టీగా నిలబెట్టేందుకు ఆయనను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమిస్తున్నారని కమలం వర్గాలు అంటున్నాయి.

### చంద్రయాన్-2 ప్రయోగం వాయిదా

ఏ దేశమూ పరిశోధన సాగించలేదు. ఇక్కడి మట్టి, నీరు నమూనాలను చంద్రయాన్-2 రోవర్ సేకరించి భూమిపైకి తీసుకొస్తుంది. ఈ ప్రయోగంపై ప్రధాన మంత్రి కార్యాలయ శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో శివన్ సమావేశమయ్యారు. అక్టోబరు లేదా నవంబరులో ఈ ప్రయోగం చేపట్టాలని భావిస్తున్నట్లు తెలిపారు. చంద్రయాన్-2 ప్రయోగానికి రూ.800 కోట్లు వరకూ ఖర్చవుతుంది. దీనిలో రూ.200 కోట్లు రాకెట్ ప్రయోగానికి అవుతుంది. మిగతాది ఉపగ్రహం కోసం. ఇదే ప్రయోగం విదేశీ అంతరిక్ష సంస్థలు చేపడితే రూ.1500 కోట్లకుపైనే అవుతుందిఅని సింగ్‌కు శివన్ తెలిపారు.

### బాబు దొంగదీక్ష ఎవరికోసం?

ప్రశ్నించారు.. బంద్‌లో పాల్గొన్న వారిపై కేసులు పెట్టారు. ఓ వైపు హోదా అంటూనే.. మరోవైపు పోరాటాన్ని నీరు గారుస్తున్నారని బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ప్రజల్లో చైతన్యం తేవాలి తప్ప ఇలాంటి దీక్షలు సరైనవి కావని ఆయన అన్నారు.

బీజేపీ హయాంలో బ్యాంకులో డబ్బులు లేవని ఆయన అన్నారు. దేశ చరిత్రలో ఇలాంటి పరిస్థితులు ఏనాడు చూడలేదని ఆయన అన్నారు. గతంలో ' నో ఉద్యోగం' అనే బోర్డులు కనిపించేవని నేడు ' నో క్యాష్ బోర్డు' లు కనిపిస్తున్నాయని ఎద్దేవా చేశారు. కేంద్రం రాష్ట్రం కలిపి రాషాన్ని భ్రష్టు పట్టించే యని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన సమయంలో హామీలన్నీ పక్కనపెట్టారని ఎద్దేవా చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ లాభం కోసమే చూసుకుంటున్నాయని ఆయన ఆరోపించారు . బిజెపి టిడిపి శకం ముగిసిందని బొత్స సత్యనారాయణ అన్నారు. ఈ సమావేశంలో నగర అద్యక్షులు మళ్ల విజయప్రసాద్, పార్లమెంట్ అద్యక్షులు తైనాల విజయకుమార్, గుడివాడ అమర్ నాథ్ , సమన్వయ కర్త లు పసుపులేటి ఉషాకిరణ్, రామకృష్ణారెడ్డి , కోలా గురువులు , నాగిరెడ్డి , నాయకులు పక్కి దివాకర్, రవి రెడ్డి , ఫరూఖీ , కాళి దాసు రెడ్డి పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు చేస్తున్న దీక్ష ఫలిస్తుంది

ఏపీకి చేసిన అన్యాయం దేశవ్యాప్తంగా అందరి తెలుస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పిన బీజేపీ... ఇప్పుడు మాట తప్పిందని... ఏపీ ప్రజలు చేసే పోరాటానికి తమ మద్దతు కూడా ఉంటుందన్నారు వీహెచ్. హోదా గురించి రాజ్యసభలో ప్రస్తావించిన వెంకయ్యనాయుడు... ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తే మోదీ, జైట్లీ దిగొస్తారని వ్యాఖ్యానించారు వీహెచ్ ప్రధాని తీరుపై కూడా ఆయన మండిపడ్డారు. మోదీ సర్కార్ దేశంతో పాటుగా విదేశాల్లోనూ ప్రతిష్ట కోల్పోయిందని... నోట్ల రద్దు పేరుతో కేంద్రం తీసుకున్న తొందరపాటు నిర్ణయంతో... ఏటీఎంలలో డబ్బు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.

## నగదు సమస్య పరిష్కారమవుతుంది

పెరిగిందని, ఒకేసారి డిమాండ్ పెరగడంతో కొరత ఏర్పడిందని ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వెల్లడించారు. ఈ సమస్య తాత్కాలికమేనని, త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నెలలో తొలి 13 రోజుల్లో నగదు డిమాండ్ రూ.45వేల కోట్లు ఉన్నట్లు వెల్లడించారు. డబ్బు విత్‌డ్రా చేస్తే తిరిగి మళ్లీ ఆ డబ్బు బ్యాంకుల్లో డిపాజిట్ అవుతుంటేనే నగదు రొటేషన్ సజావుగా ఉంటుందని ఎస్‌బీఐ చీఫ్ రజనీష్ అన్నారు. అలా కాకుండా ప్రజలు డిపాజిట్ చేయకుండా తమ వద్దే ఉంచుకుంటే.. బ్యాంకులు ఎంత డబ్బు సరఫరా చేసినా సరిపోదని పేర్కొన్నారు. డబ్బు రొటేషన్ జరగడం చాలా ముఖ్యమని అన్నారు. డబ్బు కొరత తీర్చేందుకు ఇప్పటికే బ్యాంకులు అధిక నగదు నిల్వలు ఉన్న రాష్ట్రాల నుంచి విమానాల ద్వారా తరలిస్తున్నారు.

### డిప్యూటీ కలెక్టర్‌గా కిడాంబి బాధ్యతలు

కృతజ్ఞతలు తెలియజేశారు. తాను కోరినట్లే గుంటూరులో పోస్టింగ్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.

గుంటూరుకు చెందిన కిదాంబి శ్రీకాంత్ ఈ ఏడాది నాలుగు సూపర్ సిరీస్ టైటిల్స్‌ను కైవసం చేసుకున్నారు. ఇండోనేషియా ఓపెన్, ఆస్ట్రేలియన్ ఓపెన్‌తోపాటు డెన్మార్క్ ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ సిరిస్‌లను నెగ్గిన శ్రీకాంత్.. ఒకే ఏడాది నాలుగు టైటిళ్లు సాధించిన తొలి భారతీయుడిగా రికార్డు సృష్టించారు.ఇటీవల జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో భాగంగా వ్యక్తిగత విభాగంలో శ్రీకాంత్ రజత పతకం సాధించారు.

### హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తాం : చంద్రబాబు

అయితే.. రాష్ట్రంలో బంద్‌లు చేస్తే ఎలా? మన రాష్ట్రంలో బంద్‌లు చేస్తే నష్టం మనకే. డ్వాక్రా సంఘాల సమావేశాల్లో ప్రత్యేక హోదా, విభజన హామీలపై చర్చించాలి అని సీఎం వివరించారు. ప్రజాదర్బార్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రన్న పెళ్లికానుక లోగో, వెబ్‌సైట్‌ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా కల్యాణమిత్రలను ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు.

# విద్యతోనే అంబేడ్కర్ ఆశయ సాధన



నెల్లూరు : సమసమాజ స్థాపనకు అంబేడ్కర్ ఎంతో కృషి చేశారని, ఆయన ఆశయం నేరవేరాలంటే ప్రతి ఒక్కరు తమ పిల్లలను చదివించుకుంటెనే సాధ్యమవుతుందని ఎస్సీ కార్పొరేషన్ ఇ.డి. శీనుకుమార్ పేర్కొన్నారు. నెల్లూరు అంబేడ్కర్ భవన్‌లో మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు వాదనాల వెంకటరమణ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి ఉత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఆర్థిక అసమానతలే లేకుండా, మనషుల మధ్య కూడా వర్గాల బేధాభిప్రాయాలు ఉండేవన్నారు. దేశంలో మనషుల మధ్య వ్యత్యాసాలను అంబేడ్కర్ మార్చేలా చర్యలు తీసుకున్నారన్నారు. ప్రస్తుతం ఏ రంగంలో నిలదొక్కు కోవాలన్నా చదువు తోనే సాధ్యమవుతుందని ఆయన వివరిం చారు. అలాగే చాలా మంది దురాలవాట్లకు గురై పిల్లలను చదివించడం లేదని, ఈ అలవాట్లకు దూరంగా ఉండి, పిల్లలను చదివించాలన్నారు. అంబేడ్కర్ ఇచ్చిన రిజర్వేషన్ ఫలాలు దుర్వి నియోగం కాకుండా సద్వినియోగం చేసుకుని ఎదగాలన్నారు. మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యాక్షుడు స్వర్ణా వెంకయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీయులు ఆర్థికంగా ఎదగాలంటే ఎస్సీ కార్పొరేషన్ అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఇ.ఒ. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 2018-19 సంవత్సరానికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించే రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాలకులు మధుసూదన్‌రావు, జిల్లా అధ్యక్షుడు వాదనాల వెంకటరమణ, ఖాజావలీ, హరిబాబు యాదవ్, అరుణ కృపాకర్, మన్నెపల్లిదాసు, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

# యుజిడి లైన్లు ఏర్పాటుచేసి మరింత పరిశుభ్రతకు దోహదపడండి

- అన్ని కాలువలలో తరచూ పూడిక తొలగించండి
- ఓపెన్ పాయింట్స్ లేకుండా చూసుకోవాలి - ఇంటింటి నుండి చెత్తను సేకరించండి
- త్రాగునీటి పరిశుభ్రతను పరిశీలించిన కమిషనర్
- మెకానిక్స్ టార్పాలిన్స్ వాడడం ద్వారా పరిశుభ్రత - కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : జివియంసి 30వ వార్డు అల్లిపురం, నేరెళ్ళకోనేరు లలో యుజిడి లైన్లకు ప్రతిపాదించి మరింత పరిశుభ్రతకు దోహదపడాలని కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. క్షేత్రపర్యటన సందర్భంగా 30వ వార్డులో గురువారం ఆయన పర్యటించి పలుసూచనలు చేశారు. పారిశుధ్య నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిదంగా అన్ని కాలువలలో తరచు పూడికతోలగించడం ద్వారా పరిశుభ్రతకు తోడ్పడాలని కోరారు. వార్డులలో ఓపెన్ పాయింట్స్ లేకుండా చూడాలని, ప్రజలను చైతన్యవంతం చేయాలని ఆదేశించారు. ఇంటింటి నుండి చెత్త సేకరణకు శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. తదుపరి త్రాగునీటి పరిశుభ్రతను పరిశీలించారు. ప్రతి షాపువద్ద డస్టబిన్ ఉండేలా చూడాలని పేర్కొన్నారు. మెకానిక్ షెడ్స్ వద్ద టార్పాలిన్స్ వాడడం ద్వారా రహదారులు, పుట్‌పాత్‌లు పాడవకుండా ఉండేలా చూడాలని కోరారు. నూతనంగా మరమ్మత్తులు, వెడల్పు చేస్తున్న డ్రెయిన్లను సక్రమంగా రూపొందించాలని పేర్కొన్నారు. ప్రజలు, కాలనీవాసులు, మరింత చైతన్యవంతమై పరిశుభ్రతకు దోహదపడేలా చూడాలని కోరారు. నగరస్వచ్ఛత, సుందరీకరణకు ప్రాధాన్యత నివ్వాలని పేర్కొన్నారు.

పర్యటనలో మూడవ జోనల్ కమిషనర్ బి.చిట్టిబాబు, ఇ.ఇ గణేష్‌కుమార్, ఏ.యం.ఓ.హెచ్ డా.సుధాకర్, డి.ఇ సత్యనారాయణ, టి.పి.ఓ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వర్సిటీని సందర్శించిన డిబిటి సభ్యులు



నిపుణులను సత్కరిస్తున్న వీసీ నాగేశ్వర రావు

ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగం సీనియర్ అడ్వైజర్ డాక్టర్ టి.మదన్ మోహన్ సందర్శించారు. భారత ప్రభుత్వం బయోటెక్నాలజీ విభాగం రూ 70 లక్షల విలువైన పరిశోధన ప్రాజెక్టును ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అందించింది. దీనికి సంబంధించిన ప్రగతిని డాక్టర్ మదన్‌మోహన్ అన్నా యూనివర్సిటీకి చెందిన ఆచార్య పి.గౌతమ్‌లు పరిశీలించారు. ఈ కేంద్రంలో నిర్వహిస్తున్న పరిశోధనలు, ప్రగతిని నిపుణుల కమిటి సమీక్షించింది. మెరైన్ ఎక్వేరియం ఏర్పాటు చేయాలని నిపుణుల బృందాన్ని వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు కోరారు. రూ 50 లక్షలతో దీనిని ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం నిపుణులను వర్సిటీ తరపున వీసీ సత్కరించారు. కార్యక్రమంలో రీసెర్చ్ డెవలప్‌మెంట్ డీన్ ఆచార్య కె.వెంకట సుబ్బయ్య, ఏపిసెట్ మెంబర్ సెక్రటరీ ఆచార్య కె.శ్రీనివాస రావు, సమన్వయకర్త ఆచార్య కె.ఉమా దేవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విశాఖకు గవర్నర్ నరసింహన్ రాక

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్ ఈనెల 20 మరియు 21వతేదీలలో జిల్లాలో పర్యటనకు రానున్నారు. 20వ తేదీ శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ నుండి విశాఖపట్నం నకు ఇండిగో విమానంలో విమానాశ్రయానికి చేరుకుని ప్రభుత్వ అతిథి గృహానికి చేరుకుంటారు. 21వతేదీ శనివారం ఉదయం 10గంటలకు స్థానిక ఉడా చిల్డ్రన్ థియేటర్‌లో జరిగే ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ బ్రాంచ్ అవార్డు ఫంక్షన్‌కు ముఖ్య అతిధిగా పాల్గొంటారు. కార్యక్రమం అనంతరం తిరిగి ప్రభుత్వ అతిధి గృహానికి చేరుకుని మధ్యాహ్నం 3గంటలకు మహారాణి పేటలో గల రెడ్ క్రాస్ కాన్ఫరెన్స్ హాలులో జరిగే జనరల్ బాడీ మీటింగ్‌కు హాజరవుతారు. అనంతరం హైదరాబాద్ వెళతారు.

# గాజువాకలో ఎమ్‌పిఎమ్ ట్రస్టు వైద్య శిబిరం



సాగర్‌నగర్ : రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇటీవల ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి గురువారం స్థానిక గాజువాక లోని 53వ వార్డు సిడబ్లుసిభవనంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా ఎమ్‌పిఎమ్ ట్రస్టు ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులు ఈ వైద్య సేవలు పొందాలన్నారు.ఈ శిభిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీలసమస్యలు, క్షయ, మోకాళ్ళలో అరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. గాజువాకలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిభిరం ద్వారా స్థానికలలో ఆధికశాతం మంది కంటి సమస్యలు, వినికిడి సమస్యలతో బాధ పడుతున్నాట్లు వైద్యలు గుర్తించారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా గురువారం 200 మందికి దంత పరీక్షలు, 150 మందికి కంటి వైద్య పరీక్షలు, 150 మంది స్త్రీ సంబంధిత పరీక్షలు, 200 మంది సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయుకులు జి.వెంకినాయుడు, మాటూరి లక్ష్మణరావు,కల్లెపల్లి శ్రీనివాస్ వర్మ, ట్రస్ట్ నిర్వాహకులు, లేళ్ళ కోటేశ్వర రావు, దేవారెడ్డి, దొడ్డి రమణ, పి.వి.రామారెడ్డి, శంకరావు, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు నార్త్ కోస్టల్ జోన్, జోనల్ రీసెర్చ్ అండ్ ఎక్స్‌టెన్షన్ ఎడ్వయిజరీ కౌన్సిల్ మీటింగ్

విశాఖపట్నం: ఖరీఫ్ అండ్ రబీ- 2018 సంబంధించి నార్త్ కోస్టల్ జోన్, జోనల్ రీసెర్చ్ అండ్ ఎక్స్‌టెన్షన్ ఎడ్వయిజరీ కౌన్సిల్ మీటింగ్ (జెడ్ఆర్ఇఎసి) ఈనెల 20,21వతేదీలలో ఆంధ్రాయూనివర్శిటీ ప్లాటినమ్ జూబ్లీ గెస్టహౌస్‌లో జరగనున్నట్లు ఆచార్య ఎన్.జి.రంగ అగ్రికల్చరల్ యూనివర్శిటీ అసోసియేట్ డైరక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా.ఎం.భరతలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు అగ్నిమాపక శాఖ ఫైర్ సర్వీస్ వీక్-2018

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తులు మరియు అగ్నిమాపక శాఖ ఫైర్ సర్వీస్ వీక్-2018 నిర్వహిస్తున్నట్లు జిల్లా అగ్నిమాపక శాఖాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా 20వతేదీ శుక్రవారం ఉదయం 6గంటలకు బీచ్‌రోడ్డులో కాళీమాత గుడి నుండి వైఎంసిఎ వరకు రోడ్‌మార్చ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి జివియంసి కమిషనర్ హరినారాయణన్ పాల్గొంటున్నారని తెలిపారు.

## నేడు విమ్స్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సీపీఎం పాదయాత్ర




విశాఖపట్నం : విమ్స్ ఆసుపత్రిని తెలుగుదేశం ప్రభుత్వం పూర్తిగా ప్రైవేటీకరించాలని 33 జివోను తీసుకువచ్చింది. దీనిని వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 20వతేదీన (నేడు)మద్దిలపాలెం పార్టీ కార్యాలయం నుండి నుండి విమ్స్ ఆసుపత్రి వరకు మహా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు ఆర్కేఎస్వీ కుమార్ తెలిపారు.

గురువారం సిపిఎం పార్టీ మద్దిలపాలెం కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్యవక్తగా ఆర్కేఎస్వీ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఉత్తరాంధ్రాలో ఏకైక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి విమ్స్ అని అన్నారు. హైదరబాద్ నిమ్స్ తరహాలో విమ్సను తీర్చిదిద్దుతామని చెప్పి ఇప్పుడు 8 విభాగాలను ప్రైవేటీకరించడానికి 33 జివోను విడుదల చేసిందన్నారు. విమ్స్ ప్రారంభం దగ్గర నుండి తెలుగుదేశం దొంగనాటకాలుడుతుందన్నారు. సిపిఎం పెద్దఎత్తున పోరాటా ఫలితంగా అది ప్రారంభించారని గుర్తుచేసారు. బిజెపి, తెలుగుదేశం మంత్రులు, ఎమ్మెల్యేలు తమ అనుచురులకు కట్టబెట్టాలన్న కుట్ర పన్నారని తెలిపారు.

ఇప్పటికే నగరంలో 21 డిస్పెన్సరీలను కామినేని శ్రీనివాస్ బంధువు ధనుష్ను అనేక ప్రైవేట్ కంపెనీకి కట్టబెట్టి వైద్యం అందుబాటులో లేకుండా చేసారన్నారు. ఇప్పుడు ఉన్న విమ్సను కూడా పేదలకు వైద్యం నుండి దూరం చేస్తున్నారని అన్నారు. విమ్స్ ప్రైవేట్‌పరం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అందుకు ప్రజలను చైతన్యం చేయడానికి 20న ప్రారంభంగా మహాపాదయాత్ర ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతుందన్నారు. తరువాత లక్ష కరప్రతాలు ఇంటింటికి పంపిణీ చేయాలని, విస్తృతంగా బుక్‌లెట్స్ ద్వారా ప్రజల్లో ప్రచారం చేయాలని అన్నారు. రేపు జరగబోయే పాదయాత్రలో ప్రజలు, కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పార్టీ సీనియర్ నాయకులు, జోన్ కమిటీ సభ్యులు పీతల అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ జోన్ కార్యదర్శి వి.కృష్ణారావు పాల్గొని మాట్లాడుతూ బిజెపి, తెలుగుదేశం అనుసరిస్తున్న విధానాలపైన కార్యకర్తలంతా ప్రతీ వార్డుల్లో విస్తృత క్యాంపెయిన్‌లు చేయాలని పిలుపునిచ్చారు.

# విభాగాలను తనిఖీ చేసిన వీసీ నాగేశ్వర రావు

ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వ విద్యాలయంలో పలు విభాగాలను వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు గురువారం ఉదయం తనిఖీ చేశారు. తెలగు విభాగాన్ని ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆచార్యులు, సిబ్బంది, పరిశోధకుల హాజరు పట్టికలను పరిశీలించారు. విద్యార్థులకు తగినంత హాజరు ఉండాలని, లేని వారికి పరీక్షలకు అనుమతించవద్దని సూచించారు. పరిశోధకులు హాజరు తక్కువగా ఉండటం పట్ల వీసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామమోహన రావు కళాశాల పరిధిలోని పలు విభాగాలను తనిఖీ చేశారు. పరీక్షలు జరుగుతున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. విభాగాధిపతులను పలు సూచనలు చేశారు.



హాజరుపట్టికలను తనిఖీ చేస్తున్న వీసీ నాగేశ్వర రావు

# గ్రామాల అభివృద్ధికి తగిన చర్యలు : ఎమ్మెల్యే పీలా



అనకాపల్లి : మండలంలో ప్రతీ గ్రామం అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటానని, అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద సత్య నారాయణ అన్నారు. గురువారం ఎంపిపి కొణతాల వెంకటసావిత్రి అధ్యక్షతన మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ నిధులు పెద్ద ఎత్తున విడుదలవు తున్నాయన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు అనకాపల్లి నియోజకవర్గానికి అడిగిన నిధులను కాదనడం లేదని చెప్పారు. రోడ్లు, కాలువలు, విద్యుత్ పారిశుధ్యం మెరుగు వంటి మౌళిక వంటి సదుపాయాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుం దన్నారు. ఫించన్లు రేషన్ కార్డులు నెలరోజుల్లో మంజూరు చేయడం జరుగు తుందన్నారు. అర్హులైన వారం దరికి వీటిని అందజేస్తామని పేర్కొన్నారు. తహశీల్దార్ సత్యనారాయణ, ఎండివో వెంకటరమణ, జెడ్పీటీసీ పల్లెల గంగాభవానీ, ఉపాధ్యక్షులు గొర్లె అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంపై ఒత్తిడి పెంచండి... లాభీయింగ్ చేయండి



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా తీసుకువచ్చేందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని పార్లమెంట్ సభ్యుడు టి.సుబ్బరామిరెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా సాధన కమిటీ కోరింది. గురువారం ఆయన అతిధి గృహంలో సాధన సమితి బృందం కలిసింది. ఢిల్లీలో ఉన్న అన్ని పార్టీల నాయకుల మద్దతును కూడగట్టేలా లాభీయింగ్ చేయాలని వినతిపత్రం అందించింది. సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు జి.ఎ.నారాయణరావు మాట్లాడుతూ ఆంధ్రుల హక్కు అయిన హోదా కోసం సీనిర్ పార్ల మెంట్ సభ్యుడిగా ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుని కలిసి పరిసిర్థతి వివరించాలని టిఎస్ఆర్‌ని కోరినట్లు చెప్పారు. విభజన హామీలను వివరిస్తూ, హోదా విశాఖకు రైల్వే జోన్‌ను తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జి.ఎ.నారాయణరావు, రాఘవరావు, పి.హను మంతు, స్వామి, శ్యాం సుందరరావు, కె.మురళీకృష్ణ, తిలక్ తది తరులు పాల్గొన్నారు.

## చంద్రన్న భీమా పరిహారం అందచేత

భీమునిపట్నం : భీమిలి గొల్ల వీది 18 వార్డు లో మరణించిన మారోజు వెంకటరావు 48 గుండెపోటుతో మృతి చెందారు. చంద్రన్న భీమా పధకం ద్వారా మంజూరు అయిన ఐదు వేలు రూపాయలును మృతిని కుమా రుడు కనకరాజు కి తక్షణ సహా యం గా భీమిలి, టి.డి.పి.జోన్ అధ్యక్షులు గంటా నూకరాజు అందజేసారు.

# వీల్‌ఛైర్లు పంపిణీ



విశాఖపట్నం: నడవలేని నిస్సహాయస్థితిలో ఉన్న పలువురికి రాజ్యసభ సభ్యులు డా.టి.సుబ్బరామిరెడ్డి గురువారం వీల్‌ఛైర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిఎస్సార్ మాట్లాడుతూ తాము నిరంతరం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా వికలాంగులకు వీల్‌ఛైర్లు అందజేయడం జరుగుతుందని, వీల్‌ఛైర్లు పొందిన లబ్ధిదారులు టి.సుబ్బరామిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్సార్ సేవాపీఠం ప్రధాన పాలనాధికారి డి.వరదారెడ్డి, టిఎస్సార్ కార్యదర్శి ఎస్.కె.భాషా, టిఎస్ఎన్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**అద్దెకు వాహనము**

టెండరు ప్రకటన నెం. eT-SrDCM-S-WAT-3-18 తేది. 12.04.2018

**పని పేరు:** సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ వాల్తేరు వారి అధికారిక వాడకం కొరకు 36 నెలలు కాలంనకు 01 (ఒకటి) నెంబరు నాన్-ఎసి రోడ్డు వాహనము అనగా స్కార్పియో, ఇన్నోవా లేదా తత్ సమానమైన వాహనము రౌండుది క్లాక్ అద్దెకు సరఫరా చేయుట.

**పని విలువ సుమారు:** ₹ 12,83,241.10, బయానా: ₹ 25,670.00, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 3,000/-. పని పూర్తి చేయు కాలం: 36 (ముప్పైఆరు) నెలలు.

**టెండరు ముగింపు తేదీ మరియు సమయం:** 21.05.2018న 1600 గంటలు

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి. పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, వాల్తేరు.

PR-38/J/18-19

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**ఇంజనీరింగ్ పని**

టెండరు ప్రకటన నెం. eT-West-WAT-02-2018, తేది. 11.04.2018

**పని పేరు:** వాల్తేరు డివిజన్‌లో ఇంజనీరింగ్-ఇన్ చార్జ్ సూచనలు ప్రకారం కాంట్రాక్టర్ వారి మనుషులు మరియు మిషనరీతో రైల్స్ మరియు వెల్డ్ యొక్క అల్ట్రాసోనిక్ టెస్టింగ్‌నకు నిర్దేశించిన భారతీయ రైల్వే స్టాండర్డ్ స్పెసిఫికేషన్ ప్రకారం డిజిటల్ టెస్టర్ అల్ట్రాసోనిక్ ఫ్లాడిటెక్టర్‌తో వాల్తేరు డివిజన్‌లో వేర్వేరు గుర్తించిన మార్గములలో వెల్డ్స్ మరియు రైల్స్ అల్ట్రాసోనిక్ టెస్టింగ్ చేయుట మరియు వాటి నివేదిక సమర్పించుట.

**పని విలువ సుమారు:** ₹ 4,58,43,025.00, బయానా: ₹ 3,79,220.00, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 11,800/-. పని పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు.

**టెండరు ముగింపు తేదీ మరియు సమయం:** 24.05.2018న 1330 గంటలు

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి. పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు.

PR-39/J/18-19

**మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్**

**ఇ-టెండరు కోరుతూ ప్రకటన**

దిగువ తెలిపిన పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున గ్యారిసన్ ఇంజనీర్(ప్రాజెక్ట్స్)(నేవీ), స్టేషన్ రోడ్, విశాఖపట్నం-530004వారు సింగిల్ స్టేజ్ రెండు కవర్ బిడ్ విధానంలో ఆన్‌లైన్ ఐటం రేట్ బిడ్లు కోరుతున్నారు:

| క్ర. సం. | పని పేరు | అంచనా వ్యయం రూ.లక్షలలో | పూర్తి చేయు కాలం | టెండరు ఐడి |
|---|---|---|---|---|
| 1. | NAD సునాబెడా, ఒడిశా వద్ద డిపో మరియు రెసిడెన్షియల్ ఏరియాలో సీవేజ్ లైన్, సెప్టిక్ ట్యాంక్ మరియు మ్యాన్ హోల్స్‌కు ప్రత్యేక మరమ్మతులు | 26.00 | 06(ఆరు) నెలలు | 2018_MES_183256_1 |

తదుపరి వివరాల కోసం వెబ్‌సైట్: www.eprocuremes.gov.in/www.defproc.gov.in ను రిఫర్ చేయండి.

గమనిక:
1. వార్తాపత్రికలలో ప్రచురించబడిన ప్రకారం బిడ్ కోరుతూ ప్రకటన టెండరు నోటీసు/బిడ్ డాక్యుమెంట్‌లో భాగం కాదు.
2. టెండరు రకం (ఏకమొత్తం/ఐటం రేట్ మొ॥వి) వర్తించు విధంగా ఉంటుంది మరియు బిడ్ విధానం యాక్సెప్టింగ్ అధికారిచే నిర్ణయించిన విధంగా నిర్దిష్టంగా తెలియజేయబడుతుంది.

davp-10102/11/0105/1819 యాక్సెప్టింగ్ ఆఫీసర్

## విజయభాను సంపాదకీయం

### పెద్ద నోట్ల రద్దు కాలం నాటి చేదు జ్ఞాపకాలు

పెద్ద నోట్ల రద్దు కాలం నాటి చేదు జ్ఞాపకాలు మళ్లా ప్రజల అనుభవానికి వస్తున్నా, కేంద్ర ప్రభుత్వం మాత్రం అటువంటి సమస్యే లేనట్టు మాట్లాడటం ఆశ్చర్యం కలిగిస్తున్నది. ఏటీఎంలలో డబ్బు లేక ప్రజలు బేజారయిపోతున్నారు. ఇది మన రాష్ట్రంలోనే కాదు, ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఇటువంటి సమాచారమే వస్తున్నది. తెలంగాణలోనే కాదు, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, ఉత్తర్రపదేశ్, మధ్యప్రదేశ్, బీహార్ తదితర రాష్ట్రాలలో నోట్ల కొరత పీడిస్తున్నది. కొన్ని నెలలుగా ఈ సమస్య ముదురుతూ వస్తున్నది. అయినా కేంద్రం సమస్య ఉన్నట్టు అంగీకరించడమే లేదు. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి అరుణ్‌జైట్లీ సమస్య లేదంటూనే ఉన్నట్టు పరోక్షంగా అంగీకరిస్తున్నారు. కరెన్సీ పరిస్థితిపై సమీక్ష జరిపామని, బ్యాంకులలో అవసరానికి మిం చిన కరెన్సీ అందుబాటులో ఉందని ఆయన అన్నారు.

దేశంలోని కొన్ని ప్రాంతాల్లో హఠాత్తుగా అసాధారణ స్థాయిలో ప్రజలు నోట్లు తీసుకోవడం వల్ల కొరత ఏర్పడి ఉండవచ్చునని ఆయనే అంటున్నారు. ఆర్బీఐ ధోరణి కూడా ఇందుకు భిన్నంగా లేదు. బ్యాంకుల్లో చాలినంత కరెన్సీ ఉన్నదనీ, అయినా నోట్ల ముద్రణ పెంచామని, రవాణా సమస్య వల్ల కొన్ని ప్రాంతాలలో కొరత ఏర్పడిందని ఆర్‌బీఐ చెబుతున్నది. అసాధారణ స్థాయిలో నోట్ల వినియోగం పెరిగినందువల్ల కొరత ఏర్పడిందనీ, ఐదు వందల రూపాయల నోట్లను ఐదింతలు ఎక్కువగా ముద్రిస్తున్నామ ని ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి సుభాష్‌చంద్ర గార్గ్ తెలిపారు. నోట్ల కొరతే లేదని, అటువంటి సమస్య కొన్ని ప్రాంతాలలో తలెత్తడానికి హఠాత్తుగా ప్రజలు పెద్ద ఎత్తున డబ్బు తీసుకోవడమే కారణమని ఈ పెద్దలు అంటున్నారు. నోట్ల కొరత తీర్చడానికి తాము చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నట్టు నమ్మమంటున్నారు. కానీ వాస్తవం మాత్రం ఇందుకు భిన్నంగా ఉన్నది.

గణాంకాలను తవ్వి తీస్తే, ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నోట్ల చెలామణిని తగ్గించిందని రూఢీగా తెలుస్తున్నది. కొంతకాలంగా ఆర్‌బీఐ నోట్ల సరఫరాను తగ్గిస్తూ ఉన్నది. ఆర్‌బీఐ నుం చి తాము కోరిన మేర కనెన్సీ రావడం లేదని బ్యాంకులు లోపాయికారిగా అంగీకరిస్తున్నా యి. పెద్ద నోట్ల రద్దు తర్వాత రోజుకు పది వేల కోట్ల రూపాయల మేర చెలామణిలోకి వచ్చేది. అది క్రమంగా దాదాపు ఐదు వేల కోట్లకు పడిపోయింది. ఇప్పుడు పదిహేను వందల కోట్లకు తగ్గింది. ఇంతగా సరఫరా తగ్గిన తర్వాత నోట్ల కొరత ఏర్పడదా? ఒక సంస్థ సమాచార హక్కు చట్టం ప్రకారం పొందిన వివరాల ప్రకారం- తెలంగాణ రాష్ట్రంలోని ఎస్‌బీఐ శాఖలకు 201 7 సెప్టెంబర్ నుంచి ఈ ఏడాది జనవరి వరకు నోట్ల సరఫరా మూడో వంతుకు తగ్గిపోయింది. దీన్నిబట్టి నోట్ల కొరతకు ఆర్‌బీఐ సరఫరా తగ్గించడమే కారణమని స్పష్టమవుతున్నది. బ్యాం కుల నుంచి ప్రజలు తీసుకున్న సొమ్మును తిరిగి జమచేయడం లేదనే మాట కూడా వినబడుతున్నది. అయితే దీనికి కారణం కూడా ప్రభుత్వ విధానమే. తాము బ్యాంకులో డబ్బు వేస్తే తిరిగి వస్తుందనే భరోసా ప్రజలకు లేదు. ప్రభుత్వం పెద్ద నోట్లను రద్దుచేసిన నాటినుంచి గ్రామీణులు చేతిలో రూకలు ఆడక చాలా ఇక్కట్లు పడుతున్నారు. ఇప్పుడు పట్టణ ప్రాంతాల్లోనూ ఈ సమస్య తలెత్తింది.

కేంద్రం క్రమంగా నోట్ల పాత్ర తగ్గించి, ప్రజలను ఆన్‌లైన్ లావాదేవీల వైపు నడిపిస్తున్నదనే అనుమానాలు ఇప్పుడు మరింతగా వ్యక్తమవుతున్నాయి. ఆన్‌లైన్ లావాదేవీలను మాత్రమే అమలుచేయడం సాధ్యమా అనే విషయం ఎట్లా ఉన్నా, ప్రభుత్వానికి అటువంటి ఉద్దేశమే కను క ఉంటే ఆ విషయాన్ని తేటతెల్లంగా చెప్పాలె. ప్రజాస్వామ్య వ్యవస్థలో రహస్య అజెండాలు ఉండకూడదు. పెద్ద నోట్ల రద్దు నిర్ణయాన్ని కూడా ప్రధాని హఠాత్తుగా ప్రకటించారు. దీనివల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. ఇంకా పడుతూనే ఉన్నారు. పెద్ద నోట్లను రద్దు చేసినప్పుడు, ఈ చర్య వల్ల నల్లధనం బయటికి వస్తుందని, ఉగ్రవాదుల ఆటకడుతుందని ప్రచారం సాగింది. కానీ ఇదంతా వట్టిదేనని తెలిసిపోయింది. ప్రభుత్వానికి ఉన్న అసలు ఉద్దేశం నోట్ల చెలామణిని తగ్గించడమే. కేంద్ర ప్రభుత్వం, ఆర్‌బీఐ ఇప్పు డు నోట్ల సరఫరాను తగ్గిస్తూ కూడా ఆ విషయా న్ని బహిరంగంగా అంగీకరించడంలేదు. కానీ ప్రజలకు మాత్రం కేంద్ర ప్రభుత్వం నోట్లను తగ్గిస్తున్నదని అనుభవం ద్వారా అర్థమైంది.

ప్రజలు నోట్లను దగ్గర పెట్టుకుంటున్నారనీ, బ్యాంకులలో వేయడం లేదని బాధ్యతాయుత స్థానాల్లో ఉన్నవారే అంటున్నారు. దీన్నిబట్టి ప్రజలకు ప్రభుత్వ విధానాలపట్ల భయాందోళనలు నెలకొన్నాయని అర్థమవుతున్నది. ప్రభుత్వ

# భానుడి భగభగ.. కడప



అమరావతి: వాయువ్య భారత్ నుంచి వీస్తున్న ఉష్ణగాలుల ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పై తీవ్రంగా పడుతోంది. గుజరాత్‌లోని సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాల నుంచి వస్తున్న వేడిగాలుల ప్రవాహం ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రలోని విదర్భ, తెలంగాణల మీదుగా కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాలపై ప్రభావం చూపుతోంది. దీంతో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5 డిగ్రీల అధికంగా పెరిగాయని భారత వాతావరణ శాఖ స్పష్టం చేస్తోంది. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌తో పాటు రాయలసీమ జిల్లాల్లో ఉష్ణగాలుల ప్రభావం ఎక్కువగా ఉన్నట్టు వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

గురువారం రాష్ట్రంలోనే అత్యధికంగా కడపలో 44 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డైంది. కర్నూలులో 43 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కోస్తాంధ్ర జిల్లాల్లోనూ ఎండల తీవ్రత పెరిగిపోవటంతో అదే స్థాయిలో ఉష్ణోగ్రతల్లోనూ పెరుగుదల నమోదైంది. అన్ని ప్రాంతాల్లోనూ సగటు ఉష్ణోగ్రతల స్థాయి 40 డిగ్రీలకు మించిపోయిందని వాతావరణ విభాగం వెల్లడించింది. అమరావతితో పాటు విజయవాడ, గుంటూరు, విజయనగరం, తిరుపతిలో 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా... ఏలూరులో 41, నెల్లూరులో 40, విశాఖపట్నం, ఒంగోలు, శ్రీకాకుళం జిల్లాల్లో 38 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైందని వాతావరణ విభాగం వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 40 నుంచి 44 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రత నమోదైన ప్రాంతాలు 104 వరకూ ఉన్నాయని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. ఇక 35 డిగ్రీల నుంచి 40 డిగ్రీల మధ్య 962 ప్రాంతాల్లో, 30 నుంచి 35 డిగ్రీల మధ్య 102 చోట్ల నమోదు అయినట్లు వెల్లడించింది. వచ్చే రెండు మూడు రోజుల్లో రాష్ట్రంపై ఉష్ణగాలుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

## చాలా ప్రశ్నలకు సమాధానాలు లేవు : సుప్రీంకోర్టు తీర్పుపై కాంగ్రెస్



న్యూఢిల్లీ : జస్టిస్ బ్రిజ్‌మోహన్ హరికిషన్ లోయా మరణంపై స్వతంత్ర దర్యాప్తును కోరిన పిటిషన్లను సుప్రీంకోర్టు తిరస్కరించడంపై కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. భారతదేశ చరిత్రలో ఈరోజు విచారకరమైన దినమని పేర్కొంది. అనేక ప్రశ్నలకు సమాధాలు లేకుండానే సుప్రీంకోర్టు ఈ పిటిషన్లను తిరస్కరించిందని ఆరోపించింది.

కాంగ్రెస్ అధికార ప్రతినిథి రణదీప్ సుర్జేవాలా విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు భారతదేశ చరిత్రలో శోక దినాన్ని లిఖించింది. సుప్రీంకోర్టు తీర్పు చాలా ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకుండా వదిలేసింది. పోస్ట్‌మార్టం రిపోర్టులో లోపాలున్నాయి.

కనీసం బాధితుని పేరును సక్రమంగా రాయడంలో కూడా లోపం జరిగింది అన్నారు. జస్టి లోయా మృతి కేసులో స్వతంత్ర దర్యాప్తు జరగాలన్న డిమాండ్‌ను కాంగ్రెస్ పునరుద్ఘాటిస్తోందన్నారు.

నేరం జరిగిందా? లేదా? అనేది కేవలం దర్యాప్తు ద్వారా మాత్రమే నిర్ధారణ అవుతుందన్నారు.

## జూన్ నుంచి ధరణి



హైదరాబాద్, : భూముల సమగ్ర వివరాలతో కూడిన ధరణి వెబ్‌సైట్ నిర్వహణ జూన్ నెలనుంచి అమలులోకి వస్తుందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. అదే రోజునుంచి అవినీతికి, జాప్యానికి ఆస్కారం లేని పారదర్శక పద్ధతిలో నూతన రిజిస్ట్రేషన్ విధానం అమలవుతుందని చెప్పారు. ఈలోగా రాష్ట్రంలోని ఐదు మండలాల్లో మొదటి విడుతగా, 30 మండలాల్లో రెండో విడుతగా పైలట్ ప్రాజెక్టు కింద రిజిస్ట్రేషన్ ప్రక్రియ, వెబ్‌సైట్ నిర్వహణ చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. వీటి అనుభవాల ఆధారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేని పద్ధతుల్లో రాష్ట్రవ్యాప్తంగా కొత్త రిజిస్ట్రేషన్ విధానం, ధరణి వెబ్‌సైట్ నిర్వహణ ఉండాలని చెప్పారు. రిజిస్ట్రేషన్ విధానంలో సంస్కరణలు, ధరణి వెబ్‌సైట్ రూపకల్పనపై ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ బుధవారం సమీక్ష నిర్వహించారు. అవినీతికి, జాప్యానికి, గందరగోళానికి అవకాశంలేని రిజిస్ట్రేషన్ల విధానాన్ని ఈ సమావేశంలో ఖరారుచేశారు.

భూములు అమ్ముకున్నవారు, కొన్నవారు ఒకే ఒకసారి రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వస్తే సరిపోతుంది. పాస్‌బుక్కులు, రిజిస్ట్రేషన్ కాగితాలు కొరియర్లో నేరుగా ఇంటికి పంపుతారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ భూమిని అమ్మేవారు, కొనేవారు ముందుగా సబ్ రిజిస్ట్రార్ అపాయింట్‌మెంట్ కోరాలి. సబ్ రిజిస్ట్రార్ వారికి స్లాట్ కేటాయిస్తారు. సబ్ రిజిస్ట్రార్ అపాయింట్‌మెంట్ ఇచ్చిన తేదీ, సమయానికి ఇద్దరూ కార్యాలయానికి చేరుకోవాలి. తమ సేల్‌డీడ్‌ను, పాస్‌పుస్తకాలను సమర్పించాలి. సబ్ రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ చేస్తారు. అమ్మినవారి పాస్‌బుక్కు నుంచి రిజిస్ట్రేషన్ జరిగిన భూమిని తీసివేస్తారు. కొన్నవారి పాస్‌పుస్తకంలో జమచేస్తారు. కొత్తగా భూములు కొనేవారయితే కొత్త పాస్‌పుస్తకంలో నమోదుచేస్తారు. రిజిస్ట్రేషన్ జరిగిన తరువాత అదేరోజు పాస్‌పుస్తకాన్ని తహసీల్దార్‌కు పంపుతారు. ఆయన వెంటనే ఆ వివరాలను ఎంటర్ చేసుకుని, సంతకం చేస్తారు. తన కార్యాలయంలోనే ఉండే ఐటీ అధికారికి ఈ వివరాలు అందజేస్తారు. ఐటీ అధికారి ఈ వివరాలను నమోదుచేసి, ధరణి వెబ్‌సైట్‌కు అప్‌లోడ్‌చేస్తారు. తహసీల్దార్ సదరు పాస్‌పుస్తకాన్ని తిరిగి వెంటనే సబ్‌రిజిస్ట్రార్‌కు పంపుతారు. సబ్‌రిజిస్ట్రార్ ఎవరి పాస్‌పుస్తకాన్ని వా రికి, సేల్‌డీడ్‌ను భూమి కొన్నవారికి కొరియర్ ద్వారా పంపుతారు. దీనివల్ల భూమిని అమ్మేవారు, కొనేవారు రిజిస్ట్రేషన్ కార్యాలయం చుట్టూ తిరుగడం ఉం డదు. అవినీతికి ఆస్కారం ఉండదు అని వివరించా రు. జూన్ నుంచి ప్రతి మండలంలో రిజిస్ట్రేషన్లు జరుగాలి. రాష్ట్రవ్యాప్తంగా 141 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. కార్యాలయాలులేని 443 మండలాల్లో తహసీల్దార్లకు రిజిస్ట్రేషన్ బాధ్యతలు అప్పగిస్తున్నాం. ఇప్పటికే ఒక దఫా వారికి శిక్షణకూడా ఇచ్చాం. మరో విడుత శిక్షణ ఇస్తాం అని సీఎం చెప్పారు.

రికార్డుల ప్రక్షాళన డాటాతో ధరణి

రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ అధికారులు సమగ్ర భూరికార్డుల ప్రక్షాళన నిర్వహించారు.

## సమకవియం

### 'గుంటూరు గుంటడు'

ఒ(ఱ, ఒ(ఱ గున్నడు
చీమ మిరపకాయ లా గున్నడు
వళ్లు విరుస్తున్నడు
గుంటూరు గుంటడు
ఏ గోతిలో పడ్తడో!
చదువు కొమ్మని కాలేజికి పంపిస్తే;
చదువు పిచ్చ లేకుండా!
పిట్టలను వలవేస్తుంటడు.
విజల్ వేస్తుంటడు
కన్ను కొట్టి, కొంటి చేష్టలు చేస్తుంటాడు ...॥ఒ(ఱ॥
గుంట కన్పిస్తే గుద్దుకొని వెల్తడు
ఎనెన్ని ట్రిక్కులు ప్లే చేస్తూ;
ఒళ్లు తగలాలని చూస్తడు
అమ్మవారి గుడియైనా!
దేవుడి గుడియైనా! లెక్కచెయ్యడు
అదే ధ్యాసలో ఉంటడు
పెద్దలు ప్రక్కనున్నా!
భయభక్తులుండవు ...॥ఒ(ఱ॥
అలాంటోడికి;
పెళ్లైన మరుచటి రోజే; అధిక
ఆషాడం తగులుకుంటే ఉంటది... ఉంటది
అలాంటోడికి;
అత్తోరికి చెప్పకుండా కన్నోరింటికి
కన్నోరికి చెప్పకుండా అత్తోరింటికి
తిరుగులు మరుగులు చేసే పిచ్చ పెళ్లం
తగులుకుంటే ఉంటది... ఉంటది
అలాంటోడికి;
పెళ్లమని చెయ్యివేస్తే;
లింగి పట్టి లాగి లంగడి చేస్తే ఉంటది... ఉంటది
గృహ హింస చేస్తున్నడని
జైల్‌లో పెడ్తె ఉంటది... ఉంటది ...॥ఒ(ఱ॥

...కవితా రచన
యల్.సిద్ధూ
సెల్ నెం: 7702977293

## పంచాంగం

మాసం : ఛైత్ర ; తిథి : పంచమి రా.11.11; మృగశిర రా.11.38; ఉ.వ.6.21ల 7.51. | శుక్రవారం 20-04-2018

a **మేషం** : ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదని గమ నించండి. యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు. గతంలో మిమ్ములను విమర్శించిన వారే మీ సహాయం అర్థిస్తారు. b **వృషభం** : వృత్తి పరమైన ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. దంపతుల మధ్య సఖ్యతాలోపం, కలహాలు చోటు చేసుకుంటాయి. కొన్ని విషయాల్లో మీరెంత తెలివిగా వ్యవహ రించినా ఫలితాలు భిన్నంగానే ఉంటాయి. c **మిథునం** : తలపెట్టిన పనులు వేగ వంతమ వుతాయి. విదేశీ యత్నాలు వాయిదాపడతాయి. బ్యాంక్ వ్యవహా రాలలో మెళకవ వహించండి. d **కర్కాటకం** : ఉద్యోగస్తులకు పెండింగ్ పనులపై దృష్టి సారి స్తారు. ఆలయాలను సందర్శిస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనా నిరు త్సాహపరుస్తాయి. ఏ విషయంలోను హామీ ఇవ్వకుండా లౌక్యంగా దాట వేయండి. e **సింహం** : ప్రయాణ లాభం, ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. శుభకార్యా లపై దృష్టి పెడతారు. మీ ఆలోచనలు ఫలిస్తాయి. రుణాలు చేస్తారు. పెండింగ్ వ్యవహారాలు పూర్తి చేస్తారు. f **కన్య** : విందు, వినోదాలు, దూర ప్రయాణాలు చేస్తారు. కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లు విజయం సాధిస్తారు. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి. ఇతరుల మెప్పుకోసం శ్రమాధిక్యత, ఒత్తిడి ఎదుర్కొనవలసివస్తుంది. g **తుల** : రవాణా రంగాలలోని వారికి చికాకులు తప్పవు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. పెట్టుబడుల విషయంలో పునరాలోచన చాలా అవసరం. h **వృశ్చికం** :వ్యాపారాల్లో నిలదొక్కుకోవటానికి మరింతగా శ్రమించ వలసి ఉంటుంది. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. ప్లీడర్లకు, ప్లీడరు గుమస్తాలకు, వైద్యులకు అనుకూలత. i **ధనుస్సు** : విద్యార్థులకు మిత్రబృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి. బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మీ కృషికి తగిన ప్రతిఫలం ఉంటుంది. j **మకరం** : నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదాపడుట వల్ల ఆందోళనకు గురవుతారు. k **కుంభం** : వృత్తి వ్యాపారాలు అనుకూలించిననూ కోపం అధికం వలన అందరితోను విరోధాలు కలుగును. అయిన వారితో ఉల్లా సంగా గడుపు తారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. L **మీనం** : విందు వినోద కార్య క్రమాల్లో పాల్గొంటారు. స్త్రీలు ఇతరులతో మితంగా సంభాషించటం క్షేమదాయకం.

# శేషశయనా... అనంత పద్మనాభ

సంకీర్తన





శ్రీ మహావిష్ణువు 108 దివ్యదేశాల్లో అత్యంత ముఖ్యమైన క్షేత్రం తిరువనంతపురంలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయం. పాలకడలిలో శేషపాన్పుపై పవళించిన ఆ చిద్విలాసమూర్తి మహారూపాన్ని ఇక్కడ వీక్షించవచ్చు. పద్మాన్ని నాభి యందు కలిగిన వాడు కాబట్టే ఆ పురుషోత్తముడిని పద్మనాభుడిగా పిలుస్తాం. శ్రీఅనంత పద్మనాభస్వామి ఆలయంలో వెలువడిన సంపద యావత్ ప్రపంచదృష్టిని ఆకర్షించింది. లక్షల కోట్లు విలువచేసే సంపదతో స్వామివారు ప్రపంచంలోనే అత్యంత ఐశ్వర్యమూర్తిగా అవతరించారు. అనంతమంటే అంతు లేనిదని అర్థం. అంత సంపదను వందల సంవత్స రాలుగా ఆలయంలో నిక్షిప్తం చేసుకున్న ఆ స్వామి నిజంగా అనంతుడే. లోకంలో సంభవించే విపత్తులను అడ్డుకునేందుకు ఆ పరంధాముడు పలు అవతారాలు ఎత్తి శిష్టరక్షణ, దుష్టశిక్షణ చేశాడు. ఆర్తితో పిలిస్తే భక్తులను ఆదుకుంటారు. అనంతమైన ఆ పరమాత్ముడు స్వయంగా వెలసిన క్షేత్రమే శ్రీఅనంత పద్మనాభక్షేత్రం.

స్వామిని పూజించిన బలరాముడు

ఈ ఆలయ ప్రస్తావన పలు పురాణాల్లో, ఇతిహాసాల్లో వుంది. బలరాముడు ఆలయాన్ని సందర్శించి పూజలు చేసినట్టు శ్రీమద్ భాగవతం తెలుపుతోంది. స్వామివారి మహత్యాన్ని పేర్కొంటూ 12 మంది ఆళ్వా రుల్లో ఒకరైన నమ్మళ్వారు అనేక రచనలు చేశారు. కలియగం ప్రారంభమైన రోజున ఈ ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్టు తెలుస్తోంది. అయితే ఈ ఆలయ చరిత్రపై కచ్చితమైన సమాచారం లేదు. వేల సంవత్స రాల నుంచి ఆలయం నిత్యపూజలు అందు కున్నట్టు ఆలయానికి చెందిన రికార్డులు వెల్లడిస్తున్నాయి.

అనంతశయన మహత్య

అనంతపద్మనాభుడు ఎలా ప్రత్యక్షమయ్యాడు అన్న దానిపై అనంతశయన మహత్య గ్రంథం వివరాలను తెలుపుతోంది. కొన్ని వేల సంవత్సరాల క్రితం దివాకరముని అనే విషు? భక్తుడు వుండేవాడు. నిత్యం విష్ణునామ సంకీర్తనతో ఆయన నిమగ్నమయి వుండేవాడు. ఒకరోజు భగవానుడు ఆయనకు బాలుని రూపంలో ప్రత్యక్షమయ్యాడు. ముద్దులొలికే ఆ పిల్లవాడిని చూసిన దివాకరుడు తన నివాసంలో వుండాలని కోరాడు. అయితే ఆ పిల్లవాడు సాక్షాత్తు పరమాత్ముడే అన్న అంశాన్ని ముని గుర్తించలేకపోయారు. దీనిపై స్పందించిన చిన్నారి తాను చేసే పనులకు ఎలాంటి అడ్డుచెప్పకూడదని ఒకవేళ చెబితే వెళ్లిపోతానని నిబంధన పెడుతాడు. కొన్నిరోజులకు పిల్లవాడు చేసే అల్లరి ఎక్కువయింది. ఒకనాడు ముని తపోదీక్షలో వుండగా సాలగ్రామాలను తీసుకువచ్చిన స్వామి అతని నోటిలో వేస్తాడు. దీంతో మునికి తపోభంగమైంది. పిల్లవాడిపై పట్టరాని కోపం ప్రదర్శిస్తాడు. పిల్లవాడు వెంటనే అద ృశ్యమవుతూ తనను తిరిగి చూడాలంటే అనంతన్‌కాడు దగ్గరకు రమ్మని చెబుతాడు. సాక్షాత్తు శ్రీమన్నారాయణుడే తన నివాసంలో బాలుడిగా వున్న అంశాన్ని దివాకరముని గుర్తిస్తాడు. వెంటనే స్వామిని అన్వేషిస్తూ సముద్రతీరప్రాంతానికి చేరుకుంటాడు. అక్కడ వున్న భారీ వ ృక్షం నేలపై పడి శ్రీమహావిషు?వుగా రూపాంతరం చెందింది. స్వామివారు భారీ రూపంగా దర్శనమిచ్చారు. అనంతుని దర్శనంతో అమితానందం చెందిన దివాకరముని అంతటి పెద్ద రూపాన్ని వీక్షించలేనని ప్రార్థించడంతో యోగదండం కంటే మూడింతలు పెద్దగా మారిపోయారు. స్వామిని కనులారా వీక్షించిన ముని స్వామికి ఒక టెంకాయలో మామిడికాయను వుంచి ప్రసాదంగా ఇస్తారు. ఇప్పటికీ ఈ పూజా విధానం ఆలయంలో కొనసాగుతుండటం విశేషం. ఈ క్షేత్రానికి సంబంధించి మరో కథ కూడా ప్రాచుర్యంలో వుంది. నంబూద్రి సన్యాసి వివమంగళ స్వామియార్ అనే విష్ణు భక్తుడికి కూడా అనంతుడు ఇలానే దర్శనమిచ్చినట్టు తెలుస్తోంది.

**మూలవిరాట్టును మూడు ద్వారాల్లో నుంచి దర్శించాలి**

స్వామివారి మూలవిరాట్టును ఒక ద్వారం నుంచి మనం వీక్షించలేం. పెద్ద విగ్రహం కావడంతో తలను, చేతిని, పాదాలను వేర్వేరు ద్వారాల నుంచి వీక్షించాలి. రాజా మార్తాండవర్మ పాలనా సమయంలో వేల సాలగ్రామాలతో స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఆ రోజుల్లో 4వేల శిల్పకారులు, 6వేలమంది కార్మికులు, నూరు ఏనుగులు ఆరు నెలల పాటు శ్రమించి ఆలయంలోని పలు కళాకృతులను ఏర్పాటుచేసినట్టు తెలుస్తోంది.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## ఓపెన్ ఫ్లైఆన్‌లైన్‌కు
# 27వ తేదీ ఆఖరు

విజయనగరం: జిల్లాలో ఆరోగ్యరక్షపథకం క్రింద అర్హులైన వారందరికి ఓపెన్ ఫ్లై ఆన్‌లైన్ ఎన్‌రోల్‌మెంట్ చేయుటకు ఏజన్సీలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని డా.ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా సమన్వయ కర్త డా. కె.సాయిరాం తెలిపారు. ఆన్‌లైన్ ఎన్‌రోల్‌మెంట్ ను ఇంటింటికి తిరిగి కానీ, బహిరంగ ప్రదూశాలైన షాపింగ్‌మాల్‌స, సినిమా మాల్స్, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టులో నమోదైన ప్రేవేటు ఆసుపత్రులందు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసుకున్న ఏజన్సీలు ఈ ఆన్‌లైన్ ఎన్‌రోల్‌మెంటు చేయవచ్చని వివరించారు. ఆయా ఏజన్సీలు ఆరోగ్యరక్ష ఆన్‌లైన్ ఎన్‌రోల్‌మెంట్ చేయవచ్చని వివరించారు. ఆయా ఏజన్సీలు ఆరోగ్యరక్ష ఆన్‌లైన్ ఎన్‌రోల్‌మెంటు ఆధార్‌తో అనుసంధానించిన ప్రతి వ్యక్తి నుండి ఏడాదికి 1200 రూపాయలు ప్రిమియంను, డా.ఎనీటార్‌ట్రస్ట్‌కు జమ చేయవలసి ఉంటుదన్నారు. ఈ ప్రీమియంలో గరిష్టంగా 10 శాతం అనగా 120 రూపాయలు ఆరోగ్య రక్ష ప్రిమియం తీసుకున్న ప్రతి వ్యక్తి తరపున ఏజన్సీకి చెల్లించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల ఏజన్సీలు ఈనెల 27వతేదీ వరకు కార్యాలయంలో పివేళల్లో జిల్లా కేంద్ర ఆసుపత్రిలో గల డా.ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు జిల్లా సయన్వయకర్తను సంప్రదించాలని సూచించారు. అదే విధంగా పూర్తి వివరాలకు 8333814021 లేదా 833814022 నెంబర్లులో సంప్రదించవచ్చని తెలిపారు.

## ఘనంగా గౌతు లచ్చన్న వర్ధంతి




పరవాడ: పరవాడ మండలము గౌతు లచ్చన్న జంక్షన్‌లో గౌతు లచ్చన్న వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గొర్లివానిపాలెం సర్పంచ్ గొర్లికనకారావు పాల్గోని లచ్చన్న విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరముఅయన మాట్లడుతూగౌతులచ్చన్న చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో ఇ.బొనంగిఉపసర్పంచ్ బుగిడ గోవింద, మేడిశెట్టిబాలాజీనాయుడు,అర్ .వి. నారాయణ, సత్య నారాయణ, దన్ రాజ్, గొర్లిఎరుకు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి లో చంద్రన్న భీమా పంపిణీ



భీమునిపట్నం : భీమిలి మండలం లోని తాటితూరు గ్రామంలో మృతి చెందిన చిల్ల అప్పలరెడ్డి భార్య సూరమ్మకు చంద్రన్నభీమా పరిహారం రూ.5 వేలను తాటితూరు సర్పంచ్ పల్లంటి రాజేశ్వరి అందజేశారు. ఇంక ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి చిల్ల.కృష్ణ,,వార్డు సభ్యులు గురునాయుడు ,భీమామిత్ర వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ చలి వేంద్రానికి
# విశేష స్పందన



కంచరపాలెం : : జివిఎంసి 40 వ వార్డు పరిది సాయి నగర్ వద్ద వెలసిన ప్రసన్నంజనేయ స్వామివారి ఆలయ ప్రాంగణంలో భగవన్ శ్రీ సత్య సాయి బజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రానికి విశేష స్పందన లబించింది . ఈమేరకు బాల వికాస్ గురువు ఎస్ .జయశ్రీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం మజ్జిగ పంపిణీ చేశారు . ఈ మజ్జిగ చలి వేంద్రాన్ని గత వారం రోజుల నుండి నిర్వహిస్తునామని దినికి ప్రజలనుండి విశేష స్పందన లభిస్తుందన్నారు . జూన్ వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 వరకు మజ్జిగ చలివేంద్రం కొనసాగిస్తామని నిర్వహకులు తెలిపారు . సమితి కన్వీనర్.ఎం .ఆదినారాయణ , అర్గనేజర్ కే రాము స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్ఇసిఎస్‌లో గల్లంతయిన
# రూ॥ 1.79 లక్షల సంఘటన పై సెక్షన్ 51 ప్రకారం విచారణ జరగాలి

**వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల జిల్లా సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను)**



విజయనగరం : జిల్లాలోని చీపురుపల్లి ఆర్.ఇ.సి.ఎస్‌లో గల్లంతయిన రూ॥ 1.79 లక్షల సంఘటన నిగ్గు తేల్చాలంటే సహకారం చట్టం సెక్షన్ 51 ప్రకారం విచారణ జరిపించడమే ఏకైక మార్గమని, అవిధంగా కలక్టరు విచారణ జరిపించాలని వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల జిల్లా సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) మరో మారు డిమాండ్ చేశారు. గురువారము స్థానిక సత్యాకార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టరు సంస్థకు చెందిన నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేయడం ఈ సమస్యకు పరిష్కారం కాదని అంత పెద్ద మొత్తంలో సొమ్ము గల్లంతు వెనక బలమైన కారణాలుండ వచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేసారు. ఆర్.ఇ.సి.ఎస్.పాలక వర్గం బాధ్యతలు తీసుకున్నప్పటినుండి అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నందునఅప్పటినుండి సంస్థలో జరిగిన ఆర్థిక లావాదేవీలతో పాటు, నిర్ణయాలపైన సమగ్ర విచారణ జరగాలని శ్రీనివాసరావు కోరారు. సొమ్ము గల్లంతుపై సంస్థ మేనేజింగ్ డైరెక్టరు పోలీసులకు పిర్యాదు చేస్తే దానిపై ఇంతవరకు పోలీసులు కేసు నమోదు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఎం.డి.ఇచ్చిన పిర్యాదులో పసలేదా ? లేక పోలీసులు కేసు నమోదు చేయకపోవడం వెనుక మరేమైనా కారణాలున్నాయా ? అన్నది తేలవలసి ఉందని అని శ్రీనివాసరావు సందేహం వ్యక్తం చేశారు. నిధులు గల్లంతువిషయం వెలుగులోకి వచ్చి నెల రోజులు కావస్తున్నా జిల్లాకు చెందిన మంత్రికాని, మాజీ కేంద్రమంత్రిగాని దీనిపై స్పందించక పోవడం వెనక కారణాలు ఏమిటా అని ఆలోచించవలసి వస్తుందన్నారు. స్థానిక శాసన సభ్యురాలు దీనిపై లోతుగా ఎందుకు పరిశీలించడం లేదని ఆయన ప్రశ్నిస్తున్నారు. గల్లంతయిన సొమ్ము ఎక్కడికి వెళ్లి పోయింది తేల్చవలసిన బాధ్యత వీరికి లేదా ? అని నిగ్గదీశారు. ఈ ఘటనపై ఇంతకు ముందు కలక్టరు నియమించిన విచారణాధికారి ఇచ్చిన నివేధిక ఏమిటి ? గల్లంతయిన సొమ్ముగూర్చి బ్యాంకు అధికారులుగాని, ఆర్.ఇ.సి.ఎస్.ఎం.డి.గాని ఇంతవరకు ఎందుకు దృవీకరించలేదని శ్రీనివాసరావు నిలదీశారు. నేటికి దీనిపై సమగ్ర ప్రాధమిక విచారణ జరపలేదంటే పాలక వర్గం , ఎం.డి.లు దీనికి బాధ్యత వహించరా ? అని ఆయన నిగ్గదీశారు. ఏడాదికి సుమారు 12,13 కోట్ల రూ॥లు టర్నోవరు జరుగుతున్న సంస్థపై పాలకవర్గం కాని, అధికారులు కాని ఎప్పటికప్పుడు సమీక్షలు జరపకుండా బాధ్యతారహితంగా వ్యవహరించి నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చెయ్యడం బాధాకరమని శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. చీపురుపల్లి నియోజక వర్గంలో గల విద్యుత్ వినియోగదారులకు నాణ్యతకలిగిన విద్యుత్ సరఫరా, మెరుగైన సేవలందించాలన్న లక్ష్యంతో 1982లో నాటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సంస్థను నెలకొల్పాయని , అప్పటినుండి ఉద్యోగులు ఎంతో బాధ్యతతో సంస్థ ఉన్నతికి పనిచేస్తు వస్తున్నారని ఆయన ఉద్యోగుల సేవలు కొనియాడారు. వినియోగదారుల సౌలభ్యం కొరకు సుమారు 30లక్షల వ్యయంతో స్థానిక శాసనసభ్యురాలు నాడు మంత్రి హోదాలో ప్రత్యేక యాప్‌ను ఏర్పాటు చేస్తే అధికారులు మాన్యువల్ పద్ధతిలా కార్యకలాపాలు జరుపుతున్నందునే ఈ ఘటన చోటు చేసుకుందని ఆయన అభిప్రాయపడ్డారు. వినియోగదారులకు సంబందించిన ఇంత పెద్ద మొత్తంలో సొమ్ము గల్లంతు కావడం పట్ల ప్రతిపక్ష బాధ్యతతో వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ వినియోగదారుల తరపున సంస్థ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఉద్యమిస్తుందని ఆయన వెల్లడించారు.

ఈ గల్లంతు ఘటనపై నిజాలు నిగ్గు తేల్చేవరకు తాము విశ్రమించేది లేదని సహకార చట్టం సెక్షన్ 51 ప్రకారం విచారణ జరిపించాలని మరో మారు కలక్టరును కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో డిసిఎంస్ చైర్మెన్ ఎస్.వి.రమణరాజు, పార్టీ జల్లా నాయకులు పిళ్ళా విజయకుమార్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి అవనాపు విజయ్‌లు పాల్గొన్నారు.

## చంద్రబాబు దీక్షకు మద్దతుగా
# నర్సీపట్నంలో దీక్షను విజయవంతం చేయాలి

### మున్సిపల్ వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు

నర్సీపట్నం : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోసం ఈ నెల 20న దీక్ష చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు మద్దతుగా రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో...

నర్సీపట్నంలో శుక్రవారం అబీద్‌సెంటర్‌లో దీక్ష చేస్తున్నారని నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దీక్షలను నియోజక వర్గంలోని టీడీపీ ఎంపిపిలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు

## ఏసీపీ పార్టీ ఆధ్వర్యంలో
# ఉత్తరాంధ్ర పోరు బాట ప్రారంభం



భీమునిపట్నం : భీమిలి నియోజక వర్గం పద్మనాభం మండలం లో ఉత్తరాంధ్ర పోరు బాట కార్యక్రమం ను అందచైతన్య పార్టీ అధ్యక్ష్యులు కంటుభుక్త. రామానాయుడు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో అందచైతన్య పార్టీ అధికార ప్రతినిధి కంటుభుక్త శ్రీనివాస్, కార్య కర్తలు సి.పి.ఐ, సి.ఐ.టి.యు. తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 24 నుంచి 29 వరకూ
# ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు

భీమునిపట్నం : స్థానిక కిటిన్ పేట వద్ద నూతనంగా నిర్మించిన ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ఆలయం లో ఈ నెల 24 నుంచి 29 వరకూ స్వామివారి విగ్రహ,ద్వజస్థంభం ప్రతిష్ట మహోత్సవాలు గణంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 23న ఉదయం 9 గంటల నుంచి పట్టణ వీధుల్లో స్వామివారి విగ్రహల ఉరేగింపు జరుగుతుంది. 24 న సాయంత్రం 6.30 గంటలకు విశ్వక్సేన అరాదనతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. 25న యాగసాలర్చన,విశేష హోమాలు, 26న పుణ్యాహ వాచనం,జలాదివాసం, 27న చక్రాబ్జమండలరాదన, 28న పంచా మృతాభిషేకాలు, పంచశయ్యాదివాసము జరుగుతాయి. 29న ఉదయం 9 గంటలకు మహాపూర్ణా హుతి,11.17 గంటలకు యంత్ర విగ్రహ ,ద్వజస్థంభం,పరివార దేవతా,సహితపూర్ణకలశ ప్రతి ష్టాపన జరుగుతుందని,సాయంత్రం ఆరు గంటలకు స్వామి వారికి శాంతి కల్యాణం నిర్వహిస్తాహమని ఈ ఉత్సవాలు సింహాచలం విశ్రాంతి పురోహితులు మోర్తా సీతారామచార్యులు పర్యవేక్షణ లో నిర్వహిస్తున్నామని ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కమ్ మేనేజింగ్ ట్రస్ట్ కలిగొట్ల సూర్యనారాయణ మూర్తి తెలిపారు. ఈ ఉత్సవాల్లో భక్తులు పాల్గొనాలని కోరారు.

## 'అన్నదాత సుఖీభవ' చిత్రం విడుదలకు అవకాశం కల్పించాలి




విశాఖపట్నం: రైతు సమస్యలపై తీసిన 'అన్నదాత సుఖీభవ' చిత్రానికి సెన్సార్ పూర్తి చేసి విడుదలకు అవకాశం కల్పించాలని ఉత్తరాంధ్ర రక్షణ వేదిక అధ్యక్షులు ఎస్.ఎన్.శివశంకర్ డిమాండ్ చేశారు. గురువారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని విమర్శించి తీసే చిత్రాలను అడ్డుకునే అధికారం సెన్సార్‌బోర్డుకు లేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా గాయకుడు వంగ పండు ప్రసాదరావు మాట్లాడుతూ సెన్సార్‌బోర్డు అనేది ఉందా అని ప్రశ్నించారు. 40 సంవత్సరాలు సినీ చరిత్రలో నారాయణమూర్తి అలుపెరుగని పోరాటం చేసిన నిజమైన హీరో అని కొనియాడారు. నారాయణ మూర్తి సమాజానికి ఒక సందేశాన్ని ఇచ్చే ఉద్దేశ్యంతో సినిమాని నిర్మిస్తారే తప్పా, వ్యాపార కాంక్షతో కాదన్నారు. ఈ సినిమాలో మూడు పాటలు రాసి రెండుపాటలను పాడారన్నారు.

ఈ కార్యక్రమంలో వి.వి.రమణమూర్తి, కె.పద్మ, ఎ.విమల, ఎం.లక్ష్మి, ఆర్‌కెఎస్‌వి.కుమార్, మరుపల్లి పైడిరాజు, నరవ ప్రకాశరావు, బాదంగీర్‌సాయి, వెంకటేశ్వరరావు, ఎల్లాజీ, బొబ్బాడి అప్పారావు, విజయకుమార్, సింహ, జయ, సూర్యనారాయణ, రమణ, రామతీర్థ, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## అందరూ మినరల్ వాటర్ తాగాలి

### ఇన్‌చార్జ్ కలెక్టర్ డాక్టర్ జి.సృజన



బయోటాయిలెట్స్‌ను ప్రారంభిస్తున్న ఇన్‌చార్జ్ కలెక్టర్ సృజన

నర్సీపట్నం : అందరూ మినరల్ వాటర్ తాగాలని ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అన్నారు. గురువారం మండలంలో వేములపూడి మేజర్ పంచాయతీలో జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలలో సనా పౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన బయోటాయిలెట్లను, వాటర్ ప్లాంట్‌న ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సనా పౌండేషన్ ఆధ్వర్యంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. లక్షల రూపాయల ఖర్చుతో టాయిలెట్‌లు, వాటర్ ప్లాంట్, ట్యాప్‌లు, వాటర్ బాటిల్స్ విద్యార్థినుల సౌకర్యార్థం నిర్మించిన సనా పౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ సంచయితను ఆమె అభినందించారు. ఇప్పటి వరకు ఈ పాఠశాలలో బోరు నీరే విద్యార్థినులంతా ఉపయోగించేవారని ఇప్పటి నుంచి మినరల్ వాటర్ తాగా సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీ కూడా పెరిగిందన్నారు. సనా పౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ సంచయిత మాట్లాడుతూ తమ పౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలకు సమకూర్చిన వనరులను విద్యార్థినులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ సృజనను పాఠశాల హెచ్‌ఎం, ఎంపిపి సుకల రమణమ్మ, సర్పంచ్ బోళెం కుమారిలక్ష్మి తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ జయమాధవి, తహశీల్దార్ వివి.రమణ, పాఠశాల హెచ్‌ఎం చెరుకూరి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ బోళెం నర్సింహమూర్తి, ఈఒపిఆర్‌డి సిహెచ్.ప్రేమలీల పాల్గొన్నారు.

## 21న పాంగి నూకరాజు ప్రథమ వర్ధంతి

కొయ్యూరు : సిపిఐ మాజీ ప్రెసిడెంట్ పాంగి నూకరాజు ప్రథమ వర్ధంతి 21న జరుగుతుందని ఇరువాడ దేవుడు అన్నారు. మండలంలోని బంగారంపేట గ్రామంలో నూకరాజు ప్రథమ వర్ధంతి జరుగుతున్నందున బాలేపల్లి వెంకటరమణ హాజరవుతున్నానేజ

## ఘనంగా వైయస్ విజయమ్మ జన్మదిన వేడుకలు



పరవాడ : పరవాడమండలము భరణికముగ్రామంలోవైయస్ విజయమ్మ జన్మదినవేడుకులుఘనంగా నిర్వహించారు. వైసిపిపెందుర్తి నియోజకవర్గ సమన్వయకర్త అన్నెంరెడ్డి అదీప్ రాజ్ గారీ ఆశీస్సులతో పరవాడ మండల యువజన విభాగ అధ్యక్షులు పెదిశెట్టి శేఖర్ ఆధ్వర్యంలో భరణికం గ్రామంలో ఉన్న అనాధ శరణాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షురాలైన వైఎస్ విజయమ్మ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలో ఉన్న పిల్లల సమక్షంలో కేక్ కటింగ్ చేసి అందరికి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో గెడ్డం ఉమ మరియు పైల నరేష్, పైల హరీష్, పైల పైడం నాయుడు, లాలం గాటిల్, లాలం రవీంద్ర, వర్రీ నూకేంద్ర, పిల్లలు పాల్గొన్నారు.

**<u>సేల్ నోటీసు</u>**

**విజయనగరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**EP 126/17 OS 200/16**

**Between:-**

**పతివాడ అప్పలనాయుడు** ...Dhr

**And**

**వేటూరు వెంకట మహాలక్ష్మి** ...Jdr

**To,**
**వేటూరు వెంకట మహాలక్ష్మి,**
**W/o. నరసింగరావు,**
**రెల్లివలస గ్రామం, పూసపాటిరేగ మండలం,**
**విజయనగరం జిల్లా.**

పై EP లో డిక్రీ హోల్డరు పై దావాలో ప్రథమ జప్తు చేయబడిన ఆస్థిని, వేలంకు తెచ్చు నిమిత్తం, పైEP ని దాఖలు చేసి ఉన్నారు. అందుకు ఎట్టి అభ్యంతరములైన ఉన్న యెడల మీరు **తేది.23-04-2018న ఉ॥ గ॥ 10.30 లకు** పై తెల్పిన కోర్టుకు మీరు గాని, మీ తరపున వకీలు గాని హాజరుకావలెను. లేనియెడల మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తగు నిర్ణయం తీసుకొందురు.

**సి.హెచ్.రాంబాబు**
**న్యాయవాది**
**సెల్ నెం:9440193501**

**IN THE HONOURABLE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM.**
**I.A.No.1585/2017 in O.S.No.457 OF 2016**

**Between:**
**Nerella Adinarayana Murty** ...Petitioner/Plaintiff
**And**
**Smt.Bonda Naga Kameswari** ...Respondent/Defendant

**<u>NOTICE</u>**

**To**
**Smt.Bonda Naga Kameswari**
**W/o. late Venkateswara Rao, Hindu,**
**aged 69 years, r/o Door No.55-16-12,**
**Plot No. LIG-86, H.B.Colony,**
**Visakhapatnam-530 022.**

Please take notice that the above named Petitioner/Plaintiff has filed the above interlocutory Application No.1585/2017 in OS 457/2016 under Order 34 Rule 8 r/w Section 151 of Civil Procedure Code praying the Hon'ble Court to pass final decree in terms of the preliminary decree passed against you on 12-04-2017 in the suit OS 457/2016 for realization of **Rs.35,13,290 (Rupees thirty five lakh thirteen thousand two hundred and ninety only)** with interest at 9% per annum from the date of suit i.e., 8-9-2016 till the date of decree i.e., 12.4.2017 and at 6% per annum on the adjudged amount till realization and costs of **Rs 91,790/- (Rupees ninety one thousand seven hundred ninety only)** on the foot of registered equitable mortgage deed vide Document No.4412/2014 executed by you in favour of Nerella Adinarayana Murty giving three months time for redemption for sale of the petition schedule property since the stipulated period of redemption is already elapsed and no payment in made towards the decree till date.

Therefore, you are hereby summoned to appear in the above Court in person or through a pleader duly instructed at **10.30 AM on 24-04-2018** for which the matter stands posted to for your appearance, in default of your appearance on the given time and date, the petition will be heard and determined in your absence basing on the material available in the case.

(By Order of the Court)

**Kottisa Sambasiva Rao &**
**Kottisa Naga Tirumala Kiran.**
**Advocates,**
**# 53-19-23/3, Vimal Enclave,**
**Chaitanya nagar, Maddilapalem,**
**Visakhapatnam-13,**
**Cell:9494518708.**

Visakhapatnam,
Dt: 18-04-2018

# ఘనంగా ప్రారంభమైన ఎన్ఆర్ మోటార్స్



విశాఖపట్నం : షీలానగర్‌లో భారత్ పెట్రోల్ బంక్ ప్రక్కన పియాజియో వారి ఆథరైజ్డ్ డీలర్‌షోరూం ఎన్ఆర్ మోటార్స్‌ను ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ విప్ పి.వి.జి.ఆర్.నాయుడు (గణబాబు), గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కమర్షియల్ వెహికల్స్ బిజినెస్ హెడ్ సాజు ఇ ఎస్. నాయర్ ప్రారంభించారు. ముఖ్యఅతిథులుగా వైజాగ్ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వరరావు, ఆంధ్రాబాంక్ సిజిఎం శ్యామల్ గోష్‌రే, ఆంధ్రా బ్యాంక్ డిజిఎం ఇ. కోటిరెడ్డి, పివిపిఎల్ తెలంగాణ, ఎపి సేల్స్ డిజిఎం బిజు సుకుమారన్, డిజిఎం బినోద్‌కుమార్ పట్నాయక్ పాల్గొన్నారు. షోరూం ప్రారంభోత్సవానికి విచ్చేసిన అతిథులందరికీ ఎన్ఆర్ మోటార్స్ అధినేతలు పల్లెపు మంగరాజు, నాగరాజులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆర్యవైశ్య మహా సభ అధ్యక్షునిగా పచ్చిపులుసు



రావులపాలెం : స్థానిక హీరోహొండా షోరూమ్‌లో పచ్చిపులుసు నారాయణమూర్తి విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు, కార్యదర్శి పెనుగొండ సుబ్బారాయుడులు తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య మహాసభకు కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యవర్గంలో అధ్యక్షునిగా తనను, కార్యదర్శిగా తాటికొండ పట్టాభి రామారావు, కోశాధికారిగా మానేపల్లి బంగార్రాజు, వాసవి సేవాదళ్ అధ్యక్షునిగా పసలపూడి వెంకటేశ్వరరావులను ఎంపిక చేసారని ఆయన తెలిపారు. అదేవిధంగా మహాసభ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు, కార్యదర్శి పెనుగొండ సుబ్బారాయుడుల సమక్షంలో తమ కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసామని ఆయన తెలిపారు. ఈ సందర్భముగా తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్యల అభ్యున్నతికి కృషి చేస్తామని, త్వరలో తమ కార్యవర్గాన్ని పూర్తిస్థాయిలో విస్తరించి ఆర్యవైశ్యలకు సేవలు అందిస్తామన్నారు. ఈ ఎంపిక పట్ల పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేసారు.

# రాజారత్నానికి ఆలమూరు కాపుసంఘం ఘన నివాళి



ఆలమూరు : ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన ప్రముఖ న్యాయవాది కొల్లి రాజారత్నంకు ఆలమూరు గ్రామ శ్రీకృష్ణదేవరాయ కాపుసంఘం వారు స్థానిక బస్టాండువద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి ఆయన మృతికి సంతాపంగా మౌనం పాటించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రాజారత్నం కాపు పక్షపాతి అని, కాపులకు ఆయన న్యాయ సలహాలు యిచ్చేవారని ఆయన మృతి మాకు తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల కాపు సంఘం అధ్యక్షులు చల్లా ప్రభాకరరావు, ఆలమూరు గ్రామ శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం గౌరవ అధ్యక్షులు రామానుజుల శేషగిరిరావు, అధ్యక్షులు చల్లా సత్యనారాయణ (నానాజీ), చల్లా భూషణం, కోలా నాని, పురుషోత్తం వీర్రాజు, శ్రీపతి వీర్రాజు, ఎలుగుబంట్ల చంటి, కొమ్మిశెట్టి తాతారావు, సుందర బూరయ్య, శ్రీపతి సూర్యనారాయణ, చల్లా శ్రీనివాసు, తాకాశి దుర్గ, తాకాశి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణా తరగతులు

భీమునిపట్నం : మే 1 నుంచి భీమిలి వుడా మినీ స్టేడియంలో వేసవి శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రతినిధి అక్రమాని.లోవరాజు తెలిపారు. భీమిలి మండలం లో ఉన్నటువంటి 12నుండి 16 ఏళ్ళ లోపు పిల్లలు ఈ శిక్షణా తరగతులు కు అర్హత గలవారని అన్నారు. ఈ నెల 26న భీమిలి వుడా మినీ స్టేడియంలో రెండు విభాగాల్లో ఎంపిక నిర్వహించనున్నట్లు తెలిపారు. 12 ఏళ్ళ విభాగం 2006 జూన్ 1 తరువాత పుట్టినవారై వుండాలని 16ఏళ్ళ విభాగం వారు 2002 ఫిబ్రవరి 1 తరువాత పుట్టినవారై ఉండాలని చెప్పారు. ఈ శిక్షణ శిబిరం లో చేరేవారు పుట్టిన తేదీ ఆదారాల తో సంప్రదించాలని తెలిపారు. ఈ శిక్షణా శిబిరం ను నెలరోజుల పాటు నిర్వహించనున్నట్లు చెప్పారు.

## సబ్సిడి రుణాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు

రావికమతం : ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ నిరుద్యోగులకు సబ్సిడి రుణాలు మంజూరు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడిఒ జయప్రకాశరావు తెలిపారు. 2017-2018 సంవత్సరానికి గాను ఈ నెల 14 నుంచి 30 వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అభ్యర్ధులు ఆధార్, రేషన్ కార్డు, ఒక ఫోటో, బ్యాంకు అకౌంట్ కాఫీ, ఆధార్ కార్డుతో ఇంటర్‌నెట్ సెంటర్‌లో దరఖాస్తులు చేసుకొని సంబంధిత దరఖాస్తు ఫ్రింట్‌ను సంబంధిత మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో స్వయంగా అందజేయాలని కోరారు.

# అర్హులందరికీ పింఛన్లు డిప్యూటీ సీఎం చిన్నరాజప్ప

కాకినాడ :పెద్దాపురం గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఉన్న అర్హులందరికీ ఫించన్లు మంజూరు చేస్తామని ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చిన్నరాజప్ప పేర్కొన్నారు. పెద్దాపురం మండలం పులిమేరు గ్రామ దళితవాడలో రూ33.83లక్షలతో నిర్మించనున్న ఐదు కలవర్టుల నిర్మాణానికి ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలోని దళితులతో మాట్లాడుతూ గ్రామాలలోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అందులో భాగంగానే సిసి రోడ్లను నిర్మించమని త్వరలో సామాజిక భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు ఈ ప్రాంతంలో రక్షిత మంచినీటి ట్యాంక్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వీరస్వామినాయుడు కొత్తెం శ్రీనివాసరావు తుమ్మల నాని జలవనరుల శాఖ జే ఈ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని విద్యార్థి ఆత్మహత్య

కాకినాడ: కాకినాడ గుడారి గుంటలోని ప్రైవేటు కళాశాలలో ఇంటర్ విద్యార్థి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు అమలాపురం దొడ్డివారి అగ్రహరనికి చెందిన షణ్ముఖ ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్నాడు. ఇటీవల విడుదలయిన ఫలితాలలో గణితశాస్త్రంలో ఫెయిల్ అయ్యాకా కళాశాలలో ఉంటూ సప్లిమెంటరీ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. ఈ పరిస్థితులలో తల్లితండ్రులకు లేఖ రాసి కళాశాలలో ఐదో అంతస్తులో ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు కళాశాల నిర్వహకులు పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుమారుడి మృతదేహాన్ని చూసిన షణ్ముఖ తల్లి కన్నీరు మున్నీరుగా విలపించారు. తండ్రి దుబాయిలో పనిచేస్తిన్నారు.

# సాధికార సర్వేను వారం రోజులలో పూర్తి చేయాలి

ఆలమూరు : మండలంలో జరుగుతున్న సాధికార సర్వేను వారం రోజులలో పూర్తి చేయాలని ఎంపిడిఓ నాతి బుజ్జి, తహశీల్దార్ కె.పద్మావతి అన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం సాధికార సర్వే నిర్వహణపై విఆర్వోలు, కార్యదర్శిలు, డీలర్లు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, వెలుగు యానిమేటర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో వున్న 3,014 కుటుంబ సర్వేను, 4300మంది వ్యక్తుల ఈకెవైసి వ్యక్తిగత సర్వేను, ఆయా పంచాయితీ కార్యాలయాల వద్ద చేయడానికి సాంకేతిక ఇబ్బందులు అతిక్రమించి పూర్తి చేయడానికి సలహాలు, సూచనలు చేసారు. దీనికి ప్రజలు కూడా పూర్తిగా సహకరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఈఓపిఆర్‌డి పి.బొజ్జిరాజు, ఏపిఓ ఎ.వి.రామారావు, వెలుగు ఏపిఎమ్ సాంబశివరావు, శక్రటరీలు, విఆర్వోలు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# 22న రాజమహేంద్రవరంలో

## జిల్లా కుంగ్-ఫూ మార్షల్ ఆర్ట్స్ వారసుల సమావేశం

ఆలమూరు : రాజమహేంద్రవరం, వైజంక్షన్‌లో గల రోటరీ క్లబ్‌లో ఈ నెల 22న జిల్లా కుంగ్-ఫూ మార్షల్ ఆర్ట్స్ వారసుల సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా కుంగ్-ఫూ మార్షల్ అర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు టి. అబ్బులు తెలిపారు. ఆలమూరులో గురువారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఈ సమావేశానికి కుంగ్-ఫూ మాస్టర్లు అందరూ వారియొక్క కుంగ్-ఫూ యూనిఫామ్ దరించి తప్పక హాజరు కావలసినదిగా కోరారు. ఈ సమావేశంలో రాజమహేంద్రవరం డివిజన్ స్థాయి నూతన కమిటీ ఎన్నిక జరుగుతుందని ఆయన అన్నారు. వివరాలు కొరకు 9989383418 నెంబరుకు సంప్రదించవలసినదిగా ఆయన కోరారు.

# ఉద్యాన రైతులకు రాయితీలు

రోలుగుంట : ఉద్యాన పంటలను సాగు చేస్తున్న సన్న, చిన్న కారు రైతులకు ప్రభుత్వం అమలు చేసే రాయితీలు వర్తింపజేసేలా ప్రతిపాదనలు రూపొందిస్తున్నామని నర్సీపట్నం ఉద్యానవన అధికారి లావణ్య తెలిపారు. ఇందుకు సంబంధించి రోలుగుంట, నర్సీపట్నం, మాకవరపాలెం మండలాల్లో అర్హులైన రైతుల జాబితా తయారు చేస్తున్నామన్నారు. వర్షాకాలం సీజన్ మొదలవగానే అవసరమైన విత్తనాలు, ఎరువులను రాయితీపై అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆమె వివరించారు.

## శతశాతం మరుగుదొడ్ల నిర్మాణానికి సహకరించాలి

గొలుగొండ : మరుగుదొడ్లు శతశాతం నిర్మాణాలు పూర్తి చేసేందుకు అధికారులకు, ప్రజలు సహకరించాలని మండల ప్రత్యేకాధికారి ఆర్.శ్రీనివాసరావు కోరారు. కె.మల్లంపేట గ్రామంలో గురువారం మన గ్రామం మన విశాఖ కార్యక్రమం నిర్వహించారు. మండలంలో కె.మల్లంపేట గ్రామంలో ప్రజల నుండి ప్రజాసమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యలు పరిష్కారానికి మన ఊరు మన విశాఖ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వ్యవసాయాధికారి మధుసూదనరావు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈఈ శ్రీనివాసరావు, ఇరిగేషన్ జేఈఈ రామన్నపాత్రుడు, ఐసిడిఎస్ అధికార్లు సర్పంచ్ , నాయకులు, చిటికెల సాంబమూర్తి పాల్గొన్నారు.

# రూ.9 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వరుపుల



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం గ్రామంలోని రూ.9 లక్షల ప్రభుత్వ నిధులతో వివిధ కమ్యూనిటీ హాల్స్ అభివృద్ధి పనులకు గురువారం ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే వరుపుల.సుబ్బారావు శంకుస్థాపన చేసారు. ముందుగా గ్రామంలోని స్తానిక పెట్రోల్ బంక్ వెనుక రిజన్ చెరువు దగ్గరలో రూ.4లక్షల నిధులతో కమ్యూనిటీ హల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. అనంతరం స్తానిక వంటర్ల రామాలయం వద్ద ఉన్న శ్రీకృష్ణదేవరాయల సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.5 లక్షల నిధులో శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గం సమన్వయ కర్త పర్వత.రాజబాబు, పర్వత.సురేష్, గ్రామ సర్పంచి రాజాల.గంగాభవాని, పంచాయతీ ఈవో బి.రామ శ్రీనివాస్,మండల వైస్ ప్రెసిడెంట్ బొమ్మిడి.సత్తిబాబు, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ వీర్ల.సూరిబాబు, న్యాయవాది రాజాల.చిట్టిబాబు, మడ్డు.వీరబాబు, బలువు. రాంబాబు, నరహరశెట్టి. సూర్యప్రకాశరావు, పదిలం.బెన్నబాబు, అల్లాడ.సూరిబాబు, కర్రి. చిన్న, పలివెల.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రావులపాలెంలో దళితతేజం-తెలుగుదేశం కార్యక్రమం




రావులపాలెం : మండల పరిధి వెదిరేశ్వరం, రావులపాలెంలో దళితతేజం-తెలుగుదేశం కార్యక్రమం ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు గాడి క్రిష్టాఫర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ టిడిపి ఇన్‌చార్జ్ బండారు సత్యానందరావు, డిసిఎమ్ఎస్ చైర్మన్ కె.వి. సత్యనారాయణరెడ్డి ముఖ్య అతిధిలుగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దళితుల పక్షపాతి అని, దళితుల అభివృద్ధి అనేక సంక్షేమ పథకాలు చేపట్టిన మహా వ్యక్తిఅని, దళితుల అభివృద్ధి ఒక్క మన ముఖ్యమంత్రి వల్లే సాధ్యమని అన్నారు. అనంతరం దళితవాడల్లో తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతుమూడి విజయలక్ష్మి, యార్లగడ్డ సునీత, పల్లికొండ సుధీర్, గుత్తుల పట్టాభిరామా రావు, కుడుపూడి శ్రీనివాస్, సయ్యపరాజు జనార్ధనరాజు, జక్కం పూడి వెంకటస్వామి, గుత్తుల ఏడుకొండలు, కొవ్వూరి జగన్నాధరెడ్డి, తాడి లక్ష్మి దుర్గ, గుమ్మడి ఇమ్మానియేలు, పోతుమూడి సత్యనారాయణ, పోతుమూడి సూరిబాబు, బీరా ఇస్సాకు, నల్లా రమణ, బహదూర్, మెల్లం వెంకటరావు, వడ్ల మూడి సూర్యారావు, నేతల రవి తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లకు దరఖాస్తు చేయాలి

నాతవరం : సదరం శిబిరంలో ధృవపత్రాలు పొందిన వారంతా పింఛన్ల మంజూరుకు వెంటనే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయించాలని ఎంపిడిఒ లోకుల యాదగిరీశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకేరులతో మండలంలో కొత్తగా 95 మందికి సదరం క్యాంపు ద్వారా ధృవపత్రాలు అందజేశామన్నారు. ఈ మేరకు వారితో పింఛన్ల మంజూరుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.. ఈ నెల 20లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి ఓడిఎఫ్ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు.

# 22 న 'అవధాన హాస్యామృతం'

## - నేవల్ డాక్‌యార్డ్ ఉద్యోగి దుర్గా ప్రసాద్ కళాత్మక ప్రయోగం



విశాఖపట్నం : ఆరోగ్యకరమైన హాస్యాన్ని పండించి, అన్ని వర్గాల ప్రేక్షకుల్నీ కడుపుబ్బా నవ్వించడంలో విశేష పరిజ్ఞానం ఉన్న ప్రముఖ హాస్య కళాకారుడు పెసల కనకదుర్గా ప్రసాద్ ప్రయోగాత్మకంగా 'అవధాన హాస్యామృతం' నిర్వహించ నున్నారు. తెలుగు భాషాభివృద్ధి, సంస్కృతి, విలువలు, సాహిత్యం పట్ల ఆసక్తి పెంపొందించే వాహికగా హాస్యప్రియ కామెడీ క్లబ్ ఈ కార్యక్రమాన్ని రూపొందించి ఈ నెల 22 వ తేదీ సాయంత్రం ద్వారకానగర్ విశాఖ పౌర గ్రంథాలయం సమ శీతోష్ణ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసింది. హాస్య ప్రియ కామెడీ క్లబ్ సంయుక్త కార్యదర్శి దుర్గా ప్రసాద్ అవధానిగా, క్లబ్ కార్యదర్శిగా ఇమంది ఈశ్వర్రావు అనుసంధానకర్తగా వ్యవహరించే ఈ విభిన్న హాస్య ప్రక్రియలో అష్టావధానం మాదిరి పృచ్ఛకులుగా నగరానికి చెందిన అన్ని కామెడీ క్లబ్‌ల ప్రతినిధులు, సాహితీవేత్తలు వ్యవహరిస్తారు. ఫక్తు హాస్యరస ప్రధానంగా రెండుగంటల నిడివిలో నిర్వహించే ఈ అవధాన ప్రక్రియలో వివిధ పురాణాలు, ఇతిహాసాలు, సత్కంధాలలో ఆయా పూర్వకవులు వేర్వేరు సందర్భాలలో వెలువరించిన పద్యాలను పృచ్ఛకులు కోరిన మేరకు దుర్గాప్రసాద్ తొలి ఆవృత్తంలో విన్పిస్తారు. ఇక రెండో ఆవృత్తంలో పృచ్ఛకులు తమ స్వేచ్ఛమేరకు సంధించే ఎటువంటి క్లిష్టమైన ప్రశ్నకైనా అవధాని సమాధానం చెబుతారు. మూడో ఆవృత్తం ప్రేక్షకులు, ప్రముఖుల ప్రశ్నలకు అవధాని సమయోచిత జ్ఞానంతో ఇచ్చే హాస్యపూరిత సమాధానం మీద ఆధారపడుతుంది. తాను ప్రయోగాత్మకంగా రూపొందించుకున్న ఈ ప్రక్రియ ఏ దశలోనూ అభాసుపాలు కాకుండా ఉండాలని మూడేళ్లుగా ఎన్నో గ్రంధాలు, పుస్తకాలు చదివి స్వయం సాధనతో అవధానంపై పట్టు సంపాదించి దుర్గాప్రసాద్ ఈ సాంస్కృతిక పరీక్షకు సిద్ధపడ్డారు. వృత్తిరీత్యా నేవల్ డాక్‌యార్డ్‌లో సీనియర్ డ్రాఫ్ట్‌మెన్‌గా విధులు నిర్వర్తించే ప్రసాద్ 2002 నుంచి పలు కామెడీ క్లబ్‌ల ద్వారా హాస్య గుళికలు పంచడం, వ్యంగ్య బాణాలు సంధించడంలో అనుభవం గడించారు. స్కిట్లు, నాటికలు, నాటకాలు అన్న వ్యత్యాసం లేకుండా రంగస్థలానుభవం, సభా వ్యాఖ్యానాలు వెరసి 1500 పైచిలుకు వేదికలపై తానేమిటో రుజువు చేసుకున్నారు. తెలుగు, హిందీ భాషల్లో అనర్గళంగా మాట్లాడే ప్రావీణ్యం ప్రసాద్ హాస్యకళా ప్రావీణ్యానికి ఎల్లలు చెరిపేసింది.

బెస్ట్ లాఫర్, రెడ్ ఎఫ్ఎం బెస్ట్ కమేడియన్, బెస్ట్ యాక్టర్, వ్యాఖ్యాన శిరోమణి, హెచ్‌టీఓ ఛానెల్ హాస్యోత్సవంలో విజేత... వంటివి ఆయన ప్రతిభకు మెచ్చుతునకలుగా వరించి వచ్చిన పురస్కారాల్లో కొన్ని మాత్రమే.

# ఘనంగా ప్రారంభమైన ఎన్ఆర్ మోటార్స్



విశాఖపట్నం : షీలానగర్‌లో భారత్ పెట్రోల్ బంక్ ప్రక్కన పియాజియో వారి ఆథరైజ్డ్ డీలర్‌షోరూం ఎన్ఆర్ మోటార్స్‌ను ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ విప్ పి.వి.జి.ఆర్.నాయుడు (గణబాబు), గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కమర్షియల్ వెహికల్స్ బిజినెస్ హెడ్ సాజు ఇ ఎస్. నాయర్ ప్రారంభించారు. ముఖ్యఅతిథులుగా వైజాగ్ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వరరావు, ఆంధ్రాబాంక్ సిజిఎం శ్యామల్ గోష్‌రే, ఆంధ్రా బ్యాంక్ డిజిఎం ఇ. కోటిరెడ్డి, పివిపిఎల్ తెలంగాణ, ఎపి సేల్స్ డిజిఎం బిజు సుకుమారన్, డిజిఎం బినోద్‌కుమార్ పట్నాయక్ పాల్గొన్నారు. షోరూం ప్రారంభోత్సవానికి విచ్చేసిన అతిథులందరికీ ఎన్ఆర్ మోటార్స్ అధినేతలు పల్లెపు మంగరాజు, నాగరాజులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆర్యవైశ్య మహా సభ అధ్యక్షునిగా పచ్చిపులుసు



రావులపాలెం : స్థానిక హీరోహొండా షోరూమ్‌లో పచ్చిపులుసు నారాయణమూర్తి విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు, కార్యదర్శి పెనుగొండ సుబ్బారాయుడులు తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య మహాసభకు కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యవర్గంలో అధ్యక్షునిగా తనను, కార్యదర్శిగా తాటికొండ పట్టాభి రామారావు, కోశాధికారిగా మానేపల్లి బంగార్రాజు, వాసవి సేవాదళ్ అధ్యక్షునిగా పసలపూడి వెంకటేశ్వరరావులను ఎంపిక చేసారని ఆయన తెలిపారు. అదేవిధంగా మహాసభ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు, కార్యదర్శి పెనుగొండ సుబ్బారాయుడుల సమక్షంలో తమ కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసామని ఆయన తెలిపారు. ఈ సందర్భముగా తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్యల అభ్యున్నతికి కృషి చేస్తామని, త్వరలో తమ కార్యవర్గాన్ని పూర్తిస్థాయిలో విస్తరించి ఆర్యవైశ్యలకు సేవలు అందిస్తామన్నారు. ఈ ఎంపిక పట్ల పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేసారు.

# రాజారత్నానికి ఆలమూరు కాపుసంఘం ఘన నివాళి



ఆలమూరు : ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన ప్రముఖ న్యాయవాది కొల్లి రాజారత్నంకు ఆలమూరు గ్రామ శ్రీకృష్ణదేవరాయ కాపుసంఘం వారు స్థానిక బస్టాండువద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి ఆయన మృతికి సంతాపంగా మౌనం పాటించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రాజారత్నం కాపు పక్షపాతి అని, కాపులకు ఆయన న్యాయ సలహాలు యిచ్చేవారని ఆయన మృతి మాకు తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల కాపు సంఘం అధ్యక్షులు చల్లా ప్రభాకరరావు, ఆలమూరు గ్రామ శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం గౌరవ అధ్యక్షులు రామానుజుల శేషగిరిరావు, అధ్యక్షులు చల్లా సత్యనారాయణ (నానాజీ), చల్లా భూషణం, కోలా నాని, పురుషోత్తం వీర్రాజు, శ్రీపతి వీర్రాజు, ఎలుగుబంట్ల చంటి, కొమ్మిశెట్టి తాతారావు, సుందర బూరయ్య, శ్రీపతి సూర్యనారాయణ, చల్లా శ్రీనివాసు, తాకాశి దుర్గ, తాకాశి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణా తరగతులు

భీమునిపట్నం : మే 1 నుంచి భీమిలి వుడా మినీ స్టేడియంలో వేసవి శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రతినిధి అక్రమాని.లోవరాజు తెలిపారు. భీమిలి మండలం లో ఉన్నటువంటి 12నుండి 16 ఏళ్ళ లోపు పిల్లలు ఈ శిక్షణా తరగతులు కు అర్హత గలవారని అన్నారు. ఈ నెల 26న భీమిలి వుడా మినీ స్టేడియంలో రెండు విభాగాల్లో ఎంపిక నిర్వహించనున్నట్లు తెలిపారు. 12 ఏళ్ళ విభాగం 2006 జూన్ 1 తరువాత పుట్టినవారై వుండాలని 16ఏళ్ళ విభాగం వారు 2002 ఫిబ్రవరి 1 తరువాత పుట్టినవారై ఉండాలని చెప్పారు. ఈ శిక్షణ శిబిరం లో చేరేవారు పుట్టిన తేదీ ఆదారాలతో సంప్రదించాలని తెలిపారు. ఈ శిక్షణా శిబిరం ను నెలరోజుల పాటు నిర్వహించనున్నట్లు చెప్పారు.

## సబ్సిడి రుణాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు

రావికమతం : ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ నిరుద్యోగులకు సబ్సిడి రుణాలు మంజూరు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడిఒ జయప్రకాశరావు తెలిపారు. 2017-2018 సంవత్సరానికి గాను ఈ నెల 14 నుంచి 30 వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు ఆధార్, రేషన్ కార్డు, ఒక ఫొటో, బ్యాంకు అకౌంట్ కాఫీ, ఆధార్ కార్డుతో ఇంటర్‌నెట్ సెంటర్‌లో దరఖాస్తులు చేసుకొని సంబంధిత దరఖాస్తు ఫ్రింట్‌ను సంబంధిత మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో స్వయంగా అందజేయాలని కోరారు.

# అర్హులందరికీ పింఛన్లు డిప్యూటీ సీఎం చిన్నరాజప్ప

కాకినాడ :పెద్దాపురం గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఉన్న అర్హులందరికీ ఫించన్లు మంజూరు చేస్తామని ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చిన్నరాజప్ప పేర్కొన్నారు. పెద్దాపురం మండలం పులిమేరు గ్రామ దళితవాడలో రూ33.83లక్షలతో నిర్మించనున్న ఐదు కలవర్టుల నిర్మాణానికి ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలోని దళితులతో మాట్లాడుతూ గ్రామాలలోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అందులో భాగంగానే సిసి రోడ్లను నిర్మించమని త్వరలో సామాజిక భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు ఈ ప్రాంతంలో రక్షిత మంచినీటి ట్యాంక్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వీరస్వామినాయుడు కొత్తెం శ్రీనివాసరావు తుమ్మల నాని జలవనరుల శాఖ జే ఈ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని విద్యార్థి ఆత్మహత్య

కాకినాడ: కాకినాడ గుడారి గుంటలోని ప్రైవేటు కళాశాలలో ఇంటర్ విద్యార్థి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు అమలాపురం దొడ్డివారి అగ్రహారనికి చెందిన షణ్ముఖ ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్నాడు. ఇటీవల విడుదలయిన ఫలితాలలో గణితశాస్త్రంలో ఫెయిల్ అయ్యాకా కళాశాలలో ఉంటూ సప్లిమెంటరీ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. ఈ పరిస్థితులలో తల్లితండ్రులకు లేఖ రాసి కళాశాలలో ఐదో అంతస్తులో ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు కళాశాల నిర్వహకులు పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుమారుడి మృతదేహాన్ని చూసిన షణ్ముఖ తల్లి కన్నీరు మున్నీరుగా విలపించారు. తండ్రి దుబాయిలో పనిచేస్తిన్నారు.

# సాధికార సర్వేను వారం రోజులలో పూర్తి చేయాలి

ఆలమూరు : మండలంలో జరుగుతున్న సాధికార సర్వేను వారం రోజులలో పూర్తి చేయాలని ఎంపిడిఓ నాతి బుజ్జి, తహశీల్దార్ కె.పద్మావతి అన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం సాధికార సర్వే నిర్వహణపై విఆర్వోలు, కార్యదర్శిలు, డీలర్లు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, వెలుగు యానిమేటర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో వున్న 3,014 కుటుంబ సర్వేను, 4300మంది వ్యక్తుల ఈకెవైసి వ్యక్తిగత సర్వేను, ఆయా పంచాయితీ కార్యాలయాల వద్ద చేయడానికి సాంకేతిక ఇబ్బందులు అతిక్రమించి పూర్తి చేయడానికి సలహాలు, సూచనలు చేసారు. దీనికి ప్రజలు కూడా పూర్తిగా సహకరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఈఓపిఆర్‌డి పి.బొజ్జిరాజు, ఏపిఓ ఎ.వి.రామారావు, వెలుగు ఏపిఎమ్ సాంబశివరావు, శక్రటరీలు, విఆర్వోలు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# 22న రాజమహేంద్రవరంలో

## జిల్లా కుంగ్-ఫూ మార్షల్ ఆర్ట్స్ వారసుల సమావేశం

ఆలమూరు : రాజమహేంద్రవరం, వైజంక్షన్‌లో గల రోటరీ క్లబ్‌లో ఈ నెల 22న జిల్లా కుంగ్-ఫూ మార్షల్ ఆర్ట్స్ వారసుల సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా కుంగ్-ఫూ మార్షల్ అర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు టి. అబ్బులు తెలిపారు. ఆలమూరులో గురువారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఈ సమావేశానికి కుంగ్-ఫూ మాస్టర్లు అందరూ వారియొక్క కుంగ్-ఫూ యూనిఫామ్ దరించి తప్పక హాజరు కావలసినదిగా కోరారు. ఈ సమావేశంలో రాజమహేంద్రవరం డివిజన్ స్థాయి నూతన కమిటీ ఎన్నిక జరుగుతుందని ఆయన అన్నారు. వివరాలు కొరకు 9989383418 నెంబరుకు సంప్రదించవలసినదిగా ఆయన కోరారు.

# ఉద్యాన రైతులకు రాయితీలు

రోలుగుంట : ఉద్యాన పంటలను సాగు చేస్తున్న సన్న, చిన్న కారు రైతులకు ప్రభుత్వం అమలు చేసే రాయితీలు వర్తింపజేసేలా ప్రతిపాదనలు రూపొందిస్తున్నామని నర్సీపట్నం ఉద్యానవన అధికారి లావణ్య తెలిపారు. ఇందుకు సంబంధించి రోలుగుంట, నర్సీపట్నం, మాకవరపాలెం మండలాల్లో అర్హులైన రైతుల జాబితా తయారు చేస్తున్నామన్నారు. వర్షాకాలం సీజన్ మొదలవగానే అవసరమైన విత్తనాలు, ఎరువులను రాయితీపై అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆమె వివరించారు.

### శతశాతం మరుగుదొడ్ల నిర్మాణానికి సహకరించాలి

గొలుగొండ : మరుగుదొడ్లు శతశాతం నిర్మాణాలు పూర్తి చేసేందుకు అధికారులకు, ప్రజలు సహకరించాలని మండల ప్రత్యేకాధికారి ఆర్.శ్రీనివాసరావు కోరారు. కె.మల్లంపేట గ్రామంలో గురువారం మన గ్రామం మన విశాఖ కార్యక్రమం నిర్వహించారు. మండలంలో కె.మల్లంపేట గ్రామంలో ప్రజల నుండి ప్రజాసమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యలు పరిష్కారానికి మన ఊరు మన విశాఖ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వ్యవసాయాధికారి మధుసూదనరావు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈఈ శ్రీనివాసరావు, ఇరిగేషన్ జేఈఈ రామన్నపాత్రుడు, ఐసిడిఎస్ అధికార్లు సర్పంచ్ , నాయకులు, చిటికెల సాంబమూర్తి పాల్గొన్నారు.

# రూ.9 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వరుపుల



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం గ్రామంలోని రూ.9 లక్షల ప్రభుత్వ నిధులతో వివిధ కమ్యూనిటీ హాల్స్ అభివృద్ధి పనులకు గురువారం ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే వరుపుల.సుబ్బారావు శంకుస్థాపన చేసారు. ముందుగా గ్రామంలోని స్తానిక పెట్రోల్ బంక్ వెనుక రిజన్ చెరువు దగ్గరలో రూ.4లక్షల నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. అనంతరం స్తానిక వంటర్ల రామాలయం వద్ద ఉన్న శ్రీకృష్ణదేవరాయల సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.5 లక్షల నిధులో శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గం సమన్వయ కర్త పర్వత.రాజబాబు, పర్వత.సురేష్, గ్రామ సర్పంచి రాజాల.గంగాభవాని, పంచాయతీ ఈవో బి.రామ శ్రీనివాస్,మండల వైస్ ప్రెసిడెంట్ బొమ్మిడి.సత్తిబాబు, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ వీర్ల.సూరిబాబు, న్యాయవాది రాజాల.చిట్టిబాబు, మడ్డు.వీరబాబు, బలువు. రాంబాబు, నరహరశెట్టి. సూర్యప్రకాశరావు, పదిలం.బెన్నబాబు, అల్లాడ.సూరిబాబు, కర్రి. చిన్న, పలివెల.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రావులపాలెంలో దళితతేజం-తెలుగుదేశం కార్యక్రమం



రావులపాలెం : మండల పరిధి వెదిరేశ్వరం, రావులపాలెంలో దళితతేజం-తెలుగుదేశం కార్యక్రమం ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు గాడి క్రిష్టాఫర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ టిడిపి ఇన్‌చార్జ్ బండారు సత్యానందరావు, డిసిఎమ్ఎస్ చైర్మన్ కె.వి. సత్యనారాయణరెడ్డి ముఖ్య అతిధిలుగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దళితుల పక్షపాతి అని, దళితుల అభివృద్ధి అనేక సంక్షేమ పథకాలు చేపట్టిన మహా వ్యక్తిఅని, దళితుల అభివృద్ధి ఒక్క మన ముఖ్యమంత్రి వల్లే సాధ్యమని అన్నారు. అనంతరం దళితవాడల్లో తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతుమూడి విజయలక్ష్మి, యార్లగడ్డ సునీత, పల్లికొండ సుధీర్, గుత్తుల పట్టాభిరామారావు, కుడుపూడి శ్రీనివాస్, సయ్యపరాజు జనార్ధనరాజు, జక్కం పూడి వెంకటస్వామి, గుత్తుల ఏడుకొండలు, కొవ్వూరి జగన్నాధరెడ్డి, తాడి లక్ష్మి దుర్గ, గుమ్మడి ఇమ్మానియేలు, పోతుమూడి సత్యనారాయణ, పోతుమూడి సూరిబాబు, బీరా ఇస్సాకు, నల్లా రమణ, బహదూర్, మెల్లం వెంకటరావు, వడ్ల మూడి సూర్యారావు, నేతల రవి తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లకు దరఖాస్తు చేయాలి

నాతవరం : సదరం శిబిరంలో దృవపత్రాలు పొందిన వారంతా పింఛన్ల మంజూరుకు వెంటనే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయించాలని ఎంపిడిఒ లోకుల యాదగిరీశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకేరులతో మండలంలో కొత్తగా 95 మందికి సదరం క్యాంపు ద్వారా దృవపత్రాలు అందజేశామన్నారు. ఈ మేరకు వారితో పింఛన్ల మంజూరుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.. ఈ నెల 20లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి ఓడిఎఫ్ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు.

# 22 న 'అవధాన హాస్యామృతం'

## - నేవల్ డాక్‌యార్డ్ ఉద్యోగి దుర్గా ప్రసాద్ కళాత్మక ప్రయోగం



విశాఖపట్నం : ఆరోగ్యకరమైన హాస్యాన్ని పండించి, అన్ని వర్గాల ప్రేక్షకుల్నీ కడుపుబ్బా నవ్వించడంలో విశేష పరిజ్ఞానం ఉన్న ప్రముఖ హాస్య కళాకారుడు పెసల కనకదుర్గా ప్రసాద్ ప్రయోగాత్మకంగా 'అవధాన హాస్యామృతం' నిర్వహించ నున్నారు. తెలుగు భాషాభివృద్ధి, సంస్కృతి, విలువలు, సాహిత్యం పట్ల ఆసక్తి పెంపొందించే వాహికగా హాస్యప్రియ కామెడీ క్లబ్ ఈ కార్యక్రమాన్ని రూపొందించి ఈ నెల 22 వ తేదీ సాయంత్రం ద్వారకానగర్ విశాఖ పౌర గ్రంథాలయం సమ శీతోష్ణ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసింది. హాస్య ప్రియ కామెడీ క్లబ్ సంయుక్త కార్యదర్శి దుర్గా ప్రసాద్ అవధానిగా, క్లబ్ కార్యదర్శిగా ఇమంది ఈశ్వర్రావు అనుసంధానకర్తగా వ్యవహరించే ఈ విభిన్న హాస్య ప్రక్రియలో అష్టావధానం మాదిరి పృచ్ఛకులుగా నగరానికి చెందిన అన్ని కామెడీ క్లబ్‌ల ప్రతినిధులు, సాహితీవేత్తలు వ్యవహరిస్తారు. ఫక్తు హాస్యరస ప్రధానంగా రెండుగంటల నిడివిలో నిర్వహించే ఈ అవధాన ప్రక్రియలో వివిధ పురాణాలు, ఇతిహాసాలు, సత్కంధాలలో ఆయా పూర్వకవులు వేర్వేరు సందర్భాలలో వెలువరించిన పద్యాలను పృచ్ఛకులు కోరిన మేరకు దుర్గాప్రసాద్ తొలి ఆవృత్తంలో విన్పిస్తారు. ఇక రెండో ఆవృత్తంలో పృచ్ఛకులు తమ స్వేచ్ఛమేరకు సంధించే ఎటువంటి క్లిష్టమైన ప్రశ్నకైనా అవధాని సమాధానం చెబుతారు. మూడో ఆవృత్తం ప్రేక్షకులు, ప్రముఖుల ప్రశ్నలకు అవధాని సమయోచిత జ్ఞానంతో ఇచ్చే హాస్యపూరిత సమాధానం మీద ఆధారపడుతుంది. తాను ప్రయోగాత్మకంగా రూపొందించుకున్న ఈ ప్రక్రియ ఏ దశలోనూ అభాసుపాలు కాకుండా ఉండాలని మూడేళ్లుగా ఎన్నో గ్రంధాలు, పుస్తకాలు చదివి స్వయం సాధనతో అవధానంపై పట్టు సంపాదించి దుర్గాప్రసాద్ ఈ సాంస్కృతిక పరీక్షకు సిద్ధపడ్డారు. వృత్తిరీత్యా నేవల్ డాక్‌యార్డ్‌లో సీనియర్ డ్రాఫ్ట్‌మెన్‌గా విధులు నిర్వర్తించే ప్రసాద్ 2002 నుంచి పలు కామెడీ క్లబ్‌ల ద్వారా హాస్య గుళికలు పంచడం, వ్యంగ్య బాణాలు సంధించడంలో అనుభవం గడించారు. స్కిట్లు, నాటికలు, నాటకాలు అన్న వ్యత్యాసం లేకుండా రంగస్థలానుభవం, సభా వ్యాఖ్యానాలు వెరసి 1500 పైచిలుకు వేదికలపై తానేమిటో రుజువు చేసుకున్నారు. తెలుగు, హిందీ భాషల్లో అనర్గళంగా మాట్లాడే ప్రావీణ్యం ప్రసాద్ హాస్యకళా ప్రావీణ్యానికి ఎల్లలు చెరిపేసింది.

బెస్ట్ లాఫర్, రెడ్ ఎఫ్ఎం బెస్ట్ కమేడియన్, బెస్ట్ యాక్టర్, వ్యాఖ్యాన శిరోమణి, హెచ్‌టీఓ ఛానెల్ హాస్యోత్సవంలో విజేత... వంటివి ఆయన ప్రతిభకు మెచ్చుతునకలుగా వరించి వచ్చిన పురస్కారాల్లో కొన్ని మాత్రమే.

# అసిఫా కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి

## గీతం ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ర్యాలీ



సాగర్‌నగర్ : చిన్నారి బాలిక అసిఫా పై దారుణ అత్యాచారానికి పాల్పడి కిరాతకంగా హత్య చేసిన నిందితులపై కఠిన చట్టాలని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వలంటీర్ల ఆధ్వర్యం లో గురువారం నగరంలో భారీ ర్యాలీని నిర్వహించారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట గల మహాత్మాగాంధీ విగ్రహం వద్ద విద్యార్థుల ర్యాలీని గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ కె.శివరామకృష్ణ ప్రారంభించారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిని శిక్షించడానికి కఠిన చట్టాలు తేవాలని ఆయన అభిప్రాయపడ్డారు.దేశంలో స్త్రీలకు రక్షణ కల్పించాలి - అసిఫా హంతకులను శిక్షించాలని, నినాదాలు చేశారు. కార్యక్రమంలో గీతం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ జి.వీరేశ్వర స్వామి, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.ధర్మరాజు, ప్రోగ్రామ్ ఆఫీసర్లు మహ్మద్ కె.ఎమ్.చిస్టి, డాక్టర్ బి. సూరిబాబు నాయక్, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# మళ్లీ లాభపడిన దేశీయ మార్కెట్లు

న్యూఢిల్లీ : మార్కెట్ ఒక రోజు నష్టం తర్వాత మళ్లీ లాభాల్లోకి వచ్చింది. లోహ, ఐటీ రంగ షేర్ల రాణింపుతో గురువారం మార్కెట్లు సానుకూలంగా సాగాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 96 పాయింట్లు లాభపడి 34,427 వద్ద స్థిరపడగా, మరో వైపు నిఫ్టీ 39 పాయింట్లు పుంజుకుని 10,565 వద్ద ముగిసింది. ఎల్ఎంఈలో అల్యూమినియం, కాపర్ ధరలు పెరగడంతో లోహ రంగ షేర్లకు భారీ డిమాండ్ ఏర్పడింది. దీంతో మెటల్ రంగం హవా చూపింది.

# వైభవంగా మలసాల కుమారురాజా వివాహ వేడుక

## ముఖ్య అతిధిగా మంత్రి గంటా శ్రీనివాసరావు



అనకాపల్లి : పట్టణంలో ఎన్టీఆర్ స్టేడియంలో మలసాల కుమారురాజా వివాహ వేడుక బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఆర్ఈసిఎస్ చైర్మన్ మలసాల రమణారావు, జెడ్పీటీసీ సభ్యురాలు మలసాల ధనమ్మ రెండో కుమారుడు జిల్లా తెలుగు యువత కార్యదర్శి మలసాల కుమార్‌రాజాకు ఏలూరుకు చెందిన వెంకటలక్ష్మి ప్రమోదినితో వివాహం జరిగింది.

ఈ వివాహానికి భారీ ఎత్తున సెట్టింగులు, విద్యుత్ దీపాలంకరణలు ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్య క్రమాల్లో భాగంగా విచ్చేసిన అతిధులు అలరించడానికి ఆర్కెస్ట్రాను ఏర్పాటు చేసారు. ఈ వివాహానికి మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు పీలా గోవిందస త్యనారాయణ, బండారు సత్యనారాయణ మూర్తి, జిల్లా పరిషత్ చైర్మన్ లాలం భవానీ భాస్కర్ ఎంపీ సోదరుడు అవంతి మహేష్, పరుచూరి భాస్కర్, టీడీపీ నాయకులు బుద్ధ నాగజగదీశ్వరరావు, మళ్ల సురేంద్ర, తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహానికి అనకాపల్లి నియోజకవర్గం నుంచి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మలసాల కుటంబ అభిమానులు, బంధువులు, అదిక సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదిం చారు.

# అధికారిక లాంఛనాలతో.. సుగంధ మహెూత్సవ నిర్వహణ

## హజరత్ ఖాదర్ వలీ బాబా వారి 59వ గంధమహెూత్సవం



విజయనగరం: స్థానిక బాబామెట్టలో వేంచేసియున్న హజరత్ ఖాదర్ వలీ బాబా (ర.అ) వారి 59వ సుగంధ మహెూత్స వాన్నిఈ నెల 27వతేదీన ఘనంగా నిర్వహించాలని దానికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, తెలంగాణ ఉపముఖ్యమంత్రి జనాబ్ ముహమ్మద్ అలీ హజరత్ ఖాదర్ వలీ బాబా దర్గా మరియు దర్బార్ షరీఫ్ ముతావల్లి ముహ్మద్ అతావుల్లా షరీఫ్ షా ఖాదరీ బాబా వారి తనయులు ఉత్సవ నిర్వాహకులు ఎం.డి.జాఫర్ షరీఫ్, ముహ్మద్ ఖ్వాజామెహియుద్దీన్, ఎం.డిఖలీలుల్లా షరీఫ్, ఖాదర్ బాబులకు ఆత్మీయ ఆహ్వానం చెబుతూ కోరారు. ఈ మేరకు అమరావతి, తెలంగాణలో వారి కార్యాలయాల్లో ఉత్సవ కమిటీ వారికి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేయమని కోరగా తప్పక వస్తామని, అధికారికంగా బాబా వారికి చద్దర్ వేయాలని ప్రభుత్వ తరఫున చద్దర్ అందించారు. అలాగే ప్రత్యేక ఆహ్వానితులుగా మంత్రులు నారాలోకేష్, పి.నారాయణ, కొల్లు రవీంద్ర, పరిటాల సునీత, దేవినేని ఉమ, ఆర్టీసి చైర్మన్ వి.రామయ్య,వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ జలీల్ ఖాన్, వక్ఫ్‌బోర్డ్ డైరక్టర్ షేక్ ఖ్వాజ, మైనార్టీ ఫైనాన్స్ చైర్మన్ ఎం.హిదయతుల్లా, భారత ప్రధాన మంత్రి కీ.శే. జవహర్ లాల్ నెహ్రూ తనయులు దేవినేని అవినాష్, ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ, రాజా వేంకట ప్రతాప్ అప్పారావు బహుదూర్, ప్రసిద్ధ న్యాయవాదులు సుభానీ, పూనూరు గౌతం రెడ్డి, సామినేని ఉదయభాను (మాజీ ఎమ్మెల్యే) కొడాలి నాని, జోగి రమేష్, ప్రసిద్ధ గాయకులు గోరాటి వెంకన్న, వందేమాతరం శ్రీనివాస రావు, ప్రసిద్ధ రచయిత, కవి, ఖాదర్ మొహియుద్దీన్, మంచు లక్ష్మి తదితరులు తమ ఆహ్వానానికి స్పందిస్తూ ఉత్సవాలలో పాల్గొంటా మని తెలిపారు. అలాగే రెండు రాష్ట్రాలలో వివిధ నియోజక వర్గాలకు చెందిన ఎమ్మెల్యే కూడా పాల్గొంటారని ఆయన తెలిపారు.



# కోహ్లినే ప్రపంచ అత్యుత్తమ ఆటగాడు



ముంబై: భారత క్రికెట్ జట్టు కెప్టెన్ విరాట్ కోహ్లి పై దక్షిణాఫ్రికా క్రికెట్ స్టార్ ఏబీ డివిలియర్స్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఐపీఎల్ లో రాయల్ చాలెంజర్స్ బెంగుళూరుకు ప్రాతినిథ్యం వహిస్తున్న డివిలియర్స్ ఓ జాతీయ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన సహచరుడు, ఆర్సీబీ జట్టు కెప్టెన్ విరాట్‌కు ఇప్పటికైతే అతడే ప్రపంచంలోని అత్యుత్తమ ఆటగాడు అంటూ కితాబిచ్చాడు. 2011 నుంచి ఆర్సీబీ తరపున ఆడుతున్న ఏబీ, విరాట్‌లు తమ అద్భుత ప్రదర్శనలతో ఐపీఎల్ చరిత్రలో ఎన్నో మధురమైన ఇన్నింగ్స్‌లు ఆడి ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించారు. టీ-20 చరిత్రలో రెండు సార్లు 200 పరుగుల భాగస్వామ్యాలు నెలకొల్పిన ఆటగాళ్లుగా రికార్డు సృష్టించారు.

ఐపీఎల్, అంతర్జాతీయం...

విరాట్ పోరాట పటిమ అమోఘం. అతను ఎప్పటికీ అత్యుత్తమ ఆటగాడే. నిరంతరం జట్టు విజయం కోసం తపించే కోహ్లి అన్నింటికీ అర్హుడు అంటూ డివిలియర్స్ విరాట్‌పై తన అభిమానాన్ని చాటుకున్నాడు. ఐపీఎల్‌లో 4619 పరుగులతో టాప్‌లో నిలిచిన కోహ్లి, వన్డేల్లో 35, టెస్టుల్లో 21 సెంచరీలు సాధించాడు.

అంతర్జాతీయ క్రికెట్లోకి అడుగుపెట్టిన దశాబ్దకాలంలోనే విరాట్ ఇన్ని రికార్డులు నెలకొల్పడంలో పెద్దగా ఆశ్చర్య పోవాల్సిందేం లేదు. అతను వాటన్నింటికీ అర్హుడు అని డివియర్స్ తన సహచర ఆటగాడిని ఆకాశానికెత్తేశాడు. అతనో పరుగుల సునామీ, మైదానంలో పాదరసంలా కదిలే చురుకైన ఆటగాడు అని అన్నాడు. అన్ని ఫార్మాట్లలో 50కి పైగా సగటుతో పరుగుల వరద పారించడం నిజంగా గొప్ప విషయం. అతనితోపాటు ఆడడం నిజంగా నాకెంతో ఆనందాన్నిస్తుందని డివిలియర్స్ అన్నాడు.

# ఆరో అతిపెద్ద ఆర్థికశక్తిగా భారత్

వాషింగ్టన్: ప్రపంచదేశాల్లో కెల్లా ఆరో అతిపెద్ద ఆర్థిక రాజ్యంగా భారత్ నిలిచిందని అంతర్జాతీయ ద్రవ్యనిధి(ఐఎంఎఫ్) తెలిపింది. 2017లో భారత్ ఎకానమీ 2.6ట్రిలియన్ డాలర్లకు చేరడంతో భారత్ ఈ ఘనత సాధించిందని అంతర్జాతీయ ద్రవ్య నిధికి చెందిన వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్(డబ్ల్యూఈఓ) పేర్కొంది. దీంతో ఫ్రాన్స్‌ను వెనక్కి నెట్టిమరీ ఆరోస్థానాన్ని కైవసం చేసుకుంది. తొలి ఐదు స్థానాల్లో అమెరికా, చైనా, జపాన్, జర్మనీ, యూకే దేశాలున్నాయి. దీనిపై కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రతినిధులు మాట్లాడుతూ... భారత్ అతివేగంగా అభివృద్ధి చెందుతోందనడానికి ఇది నిదర్శనం. కచ్చితంగా ఇది భారత్‌కు శుభపరిణామం. ఇక భారత్‌లో పెట్టుబడుల పర్వం మొదలు కాబోతోంది. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన ఆర్థిక విధానాలే ఇందుకు ప్రధాన కారణం.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 Phone : 2564353, Fax : 0891-2569004 e-mail: vijayabhanudaily@gmail.com

# చిత్రభాను

## శ్రీరెడ్డి చేసింది తప్పు.. నేనైతే సభ్యత్వం ఇవ్వను: మురళీమోహన్



తెలుగు సినీ పరిశ్రమను కుదిపేస్తోన్న నటి శ్రీరెడ్డి వివాదంపై సీనియర్ నటుడు, నిర్మాత, తెలుగుదేశం పార్టీ ఎంపీ మురళీమోహన్ స్పందించారు. స్త్రీలను గౌరవించే వ్యక్తిగా శ్రీరెడ్డి బహిరంగంగా దుస్తులు విప్పడాన్ని ఖండిస్తున్నానని చెప్పారు. ఈ మేరకు రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న మురళీ మోహన్.. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఒక భారతీయ మహిళ అయివుండి అర్ధనగ్న ప్రదర్శన చేయటం తప్పు. క్రమశిక్షణతో లేనివారికి మూవీ ఆర్టిస్ట్స్ అసోషియేషన్‌లో సభ్యత్వం ఇవ్వరు. గతంలో ఎప్పుడూ అలా ఇవ్వలేదు. నేను మా అధ్యక్షునిగా ఉండి ఉంటే శ్రీరెడ్డికి కచ్చితంగా సభ్యత్వం ఇవ్వను అని మురళీమోహన్ తేల్చి చెప్పారు. ఆమెకు నిజంగా అన్యాయం జరిగి ఉంటే నా దగ్గరకి వచ్చి చెప్పొచ్చుకదా. సీనియర్ నటుడిగా, నిర్మాతగా, గతంలో మా అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం నాకుంది. నేను కాకపోతే రాఘవేంద్రరావు, సురేష్ బాబు లాంటి పెద్దలు ఉన్నారు. వీళ్లందరి దగ్గరకి వచ్చి నాకు అన్యాయం జరుగుతోంది.. న్యాయం చేయండి అని అడగొచ్చుకదా. అలా అడిగితే దానికి సంబంధించిన వారిని పిలిపించి.. మాట్లాడి సమస్యను పరిష్కరిస్తారు. ఇప్పటి వరకు ఎన్ని సమస్యలు పరిష్కరించలేదు? అదేమీ చేయకుండా ఫిల్మ్ చాంబర్ దగ్గరకు వెళ్లి అర్ధనగ్న ప్రదర్శన చేయడం సమంజసం కాదు అని మురళీమోహన్ వెల్లడించారు.

మురళీమోహన్

మంచి, చెడులనేవి ఒక్క సినీ పరిశ్రమలోనే కాదని, అన్ని చోట్లా ఉంటాయని మురళీమోహన్ అన్నారు. నిర్మాతల మండలి ఉంది.. మా అసోసియేషన్ ఉంది.. దర్శకుల సంఘం ఉంది.. ఏ విభాగాల వారికి సమస్య వస్తే అక్కడికి వెళ్లి ఫిర్యాదు చేసుకునే వెసులుబాటు ఉంది. ఏ సమస్య వచ్చినా చాంబర్‌లో ఉన్నవాళ్లం ఒక కమిటీగా ఏర్పడి ఆ సమస్యను పరిష్కరిస్తాం అని వివరణ ఇచ్చారు.

## వరుణ్ కొత్త సినిమా స్టార్ట్.. నాగబాబు క్లాప్!



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కొత్త సినిమాను ప్రారంభించారు. ఘాజీ లాంటి జాతీయ అవార్డు చిత్రాన్ని తెరకెక్కించిన సంకల్ప్‌రెడ్డి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. లావణ్య త్రిపాఠి, చెలియా ఫేం అదితిరావ్ హైదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు. క్రిష్ జాగర్లమూడితో గమ్యం, కృష్ణం వందే జగద్గురుం, కంచె, గౌతమీపుత్ర శాతకర్ణి చిత్రాలను నిర్మించిన ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్ మెంట్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌కు ఇది ఆరో సినిమా. అలాగే కంచె సినిమాకు పనిచేసిన సినిమాటోగ్రాఫర్ వి.ఎస్.జ్ఞానశేఖర్ ఈ సినిమాకు ఛాయాగ్రహణం అందిస్తున్నారు.

క్రిష్ జాగర్లమూడి కూడా ఈ సినిమాకు పనిచేస్తుండటం విశేషం.

**వరుణ్ తేజ్ కొత్త సినిమా ప్రారంభం**

ఇంకా టైటిల్ ఖరారు చేయని ఈ సినిమాను హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభించారు. పూజాకార్యక్రమాల అనంతరం వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి, అదితిపై మెగా బ్రదర్ నాగబాబు క్లాప్ కొట్టి షుటింగ్‌ను ప్రారంభిం చారు. సంకల్ప్‌రెడ్డితో సినిమా చేస్తుండటం చాలా ఆనందంగా ఉందని వరుణ్ ట్వీట్ చేశారు. అలాగే కంచె తరవాత మళ్లీ రాజీవ్ రెడ్డి, క్రిష్, జ్ఞానశేఖర్‌తో కలసి పనిచేస్తుండం చాలా సంతోషమన్నారు. ఈ ప్రాజెక్ట్‌లోకి లావణ్య త్రిపాఠి, అదితిరావ్ హైదరికి స్వాగతమంటూ ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే, చిత్రం పూజా కార్యక్రమాలు నిర్వహించిన చోటే బ్లూ, గ్రీన్ మ్యాట్‌లు వేశారు. అంటే ఈ సినిమాలో కూడా సంకల్ప్‌రెడ్డి గ్రాఫిక్స్‌కు పెద్ద పీఠ వేస్తున్నట్లే అనిపిస్తోంది.

## మాపై నిప్పులు చెరిగిన మంచు విష్ణు



శ్రీ రెడ్డి వ్యవహారంలో మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ అనుసరించిన వ్యవహార శైలిపై హీరో మంచు విష్ణు ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీ రెడ్డిపై ఏ హక్కుతో ఆంక్షలు ఎందుకు విధించారని? తిరిగి ఎందుకు ఎత్తేశారని? ఆయన మా ను నిలదీశారు. ఈ మేరకు మా అధ్యక్షుడికి నేరుగా ఆయన ఓ లేఖ రాశారు.

మాను భ్రష్టు పట్టించకండి...

మా లో ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలు గందరగోళంగా ఉన్నాయి. సభ్యత్వం లేని ఆమె(శ్రీ రెడ్డిని ఉద్దేశించి...) చేసిన ఆరోపణల ఆధారంగా హడావుడిగా సమావేశం నిర్వహించి.. 900 సభ్యుల్లో ఏ ఒక్కరూ కూడా ఆమెతో నటించకూడదని మా ఆదేశాలు జారీ చేసింది. అయితే ఆ 900 మంది సభ్యుల్లో మా నాన్న గారు, నా తమ్ముడు, నా సోదరి మరియు నేను కూడా ఉన్నాం. అంటే మమల్ని కూడా కలిపే చెప్పారా? ఎవరిని అడిగి ఆ ఆదేశాలు ఇచ్చారు. మళ్లీ ఏదో పొడుచుకొచ్చినట్లు మీటింగ్ పెట్టి ఆ నిషేధం ఎత్తేశారు. ఈ నిర్ణయాలన్నీ మా పై వ్యతిరేకత పెరిగిపోవటానికి కారణాలు అవుతున్నాయి. మీ చేష్టలతో ప్రజల్లో, మీడియాలో మా చులకన అయిపోతోంది. దయచేసి మీ అనాలోచిత నిర్ణయాలతో మా ను భ్రష్టు పట్టించకండి అంటూ లేఖలో విష్ణు విమర్శలు సంధించారు.

మార్గదర్శకాలేవీ?

అసలు నటీనటులకు సరైన మార్గదర్శకాలేవీ? అని మాను మంచు విష్ణు సూటిగా ప్రశ్నించారు. తక్షణమే మార్గదర్శకాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సినీ పరిశ్రమకు చెందిన 24 క్రాఫ్ట్‌లకు కూడా ఆ మార్గదర్శకాలను అన్వయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## శ్రీరెడ్డి వ్యాఖ్యలపై తమ్మారెడ్డి ఫైర్



టాలీవుడ్ కాస్టింగ్ కౌచ్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తోన్న నటి శ్రీరెడ్డి అనూహ్యంగా పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తుతోన్న విషయం తెలిసిందే. దీనిపై ప్రముఖ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ్ మాట్లాడుతూ.. కాస్టింగ్ కౌచ్‌పై ఐదు నెలల కిందట నటి మాధవీ లత ఆరోపణ చేసింది.. అనంతరం పాటల రచయిత శ్రేష్ట, నటి గాయత్రి గుప్తాలు, తాజాగా శ్రీరెడ్డి లీక్‌లు పెడుతోందని అన్నారు. కాస్టింగ్ కౌచ్‌పై తాను రెండు నెలల కిందటే ప్రస్తావించి, చర్యలు తీసుకోవాలని కోరినా అప్పుడు ఎవరూ పట్టించుకోలేదని ఆయన వ్యాఖ్యానించారు. నెల రోజుల నుంచి దీనిపై అసహ్యంగా మాట్లాడుకోవడం బాధాకరమని అన్నారు.

చిత్ర పరిశ్రమలో ప్రస్తుతం చాలా మంది ప్రముఖుల కూతుళ్లు, మనవరాళ్లు, భార్యలు పనిచేస్తున్నారు... ప్రస్తుతం ఆరోపిస్తున్నట్టు ఇండస్ట్రీలో ఉండుంటే వాళ్లు పనిచేయగలుగుతారా? మా కుటుంబాల్లో మహిళలను ఇక్కడ కూర్చోబెడతామా? అని ప్రశ్నించారు. టాలీవుడ్‌లో ఎంత మంది హీరోయిన్లు, హీరోలు పెళ్లి చేసుకోలేదు.. ఎంత దారుణంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏదైనా జరిగితే సాక్ష్యాలు ఉండాలి, చెప్పాలి కేసులు పెట్టాలి.. రుజువులు లేకుండా మీరు ఎలా మాట్లాడగలుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్యాయం జరిగితే పోలీసులకు ఫిర్యాదు చేయమని పవన్ కల్యాణ్ సలహా ఇస్తే ఆయన అమ్మల్ని, అక్కల్ని తిడుతున్నారని దుయ్యబట్టారు. పవన్ సలహాను శ్రీరెడ్డి ఎందుకు తప్పుబట్టిందో అర్థంకావడం లేదని తమ్మారెడ్డి వ్యాఖ్యానించారు.

సినీ ఇండస్ట్రీ అంటే అందరికీ లోకువైపోయింది... తప్పు ఉందని మేమే అంటున్నాం కదా, దీనిపై క్యాష్ కమిటీ వేస్తామన్నారు.. అలాగే వేధింపులపై 2002లో నటి జయసుధ ఆధ్వర్యంలో ఆస్రా పేరుతో ఓ కమిటీ వేసి, 2005 వరకు కేసులను పరిష్కరించామని.. తర్వాత ఫిర్యాదులో రాకపోవడంతో దాన్ని రద్దు చేశామని తమ్మారెడ్డి తెలిపారు. ఇంతకంటే దారుణమైన ఆరోపణలు 1997 నుంచి 2002 వరకు వచ్చాయని, వాటిని విన్న తర్వాతే ఆస్రా కమిటీ వేసినట్టు తెలియజేశారు. గత 30 ఏళ్లుగా ఎన్నో అరాచకాలు జరుగుతున్నాయని, పదేళ్ల పాటు వాటిని తాను అరికట్టానని చెప్పుకొచ్చారు.

టీవీల్లోనూ, మీడియాల్లోనూ సినిమాల గురించి ప్రకటనలు చూసి మోసపోయిన వాళ్లే అధికమని, మీడియా కూడా ఇలాంటి విషయంలో సంయమనం పాటించాలని కోరారు. తప్పుచేస్తే నిలదీసే హక్కు ఉందని, దానికి కారణాలను వెదికితీయాల్సిన బాధ్యత కూడా అందరిపైనా ఉందని అన్నారు. క్యాష్ కమిటీలో సభ్యులుగా ఉండేవాళ్లు ప్రలోభాలకు లొంగిపోకుండా నిబద్ధతతో పనిచేసే వారి కోసం అన్వేషించామని, రెండు మూడు రోజుల్లో వారి పేర్లను వెల్లడిస్తామని అన్నారు. కాస్టింగ్ కౌచ్‌లపై అన్ని విభాగాలకు ఇప్పటికే లేఖలు రాశామని, ఎవరైనా తప్పుచేస్తే చర్యలు తీసుకోవాలని కోరామని అన్నారు. నిజాల గురించి ప్రజలకు తెలియజెప్పాల్సిన అవసరం ఉందని తమ్మారెడ్డి పేర్కొన్నారు.

## ముగిసిన సమ్మె..కాలా పరిస్థితి ఏంటి?



తమిళ చిత్ర పరిశ్రమలో దాదాపు నెల రోజులకు పైగా కొనసాగిన సమ్మె నేటితో ముగిసింది. తమిళ సినీ నిర్మాతల సంఘం(టీఎన్ఎఫ్‌సీ) అధ్యక్షుడు విశాల్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. నిర్మాతల సంఘం, థియేటర్ యజమానులు, డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్ల మధ్య ఓ అంగీకారం కుదిరింది. మంత్రులు కేసీ వీరమణి, కాదంబర్‌రాజు సమక్షంలో సుదీర్ఘంగా సాగిన చర్చలు ఫలవంతమయ్యాయి. దీంతో కొత్త సినిమాల విడుదలకు మార్గం సుగమం అయింది. అయితే సూపర్‌స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న కాలా ఈనెల 27న విడుదల కావాల్సి ఉంది. తాజా నిర్ణయంతో ఈ సినిమా విడుదలపై సందిగ్ధాలు తొలగి పోయినట్లేనా లేదా అనేది తెలియాల్సి ఉంది. మరోపక్క సినిమా విడుదల జూన్‌కు వాయిదా పడిందని ఊహాగానాలు విన్పిస్తున్నాయి.

ముందు నిర్ణయించిన ప్రకారమే కొత్త సినిమాలు విడుదలవుతాయని.. సినిమా షుటింగ్‌లు సైతం త్వరలో ప్రారంభ మవుతాయని విశాల్ ప్రకటించారు. ఈ-సినిమా రేట్లు 50 శాతం తగ్గినట్లు పేర్కొన్నారు. పారదర్శకతను పాటించడంలో భాగంగా జూన్ 1 నుంచి టికెటింగ్ వ్యవస్థను మొత్తం కంప్యూటరీకరణ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఆన్‌లైన్ టికెటింగ్‌కు సబ్సిడీ లభిస్తుందని తద్వారా చిన్నసినిమాలకు లాభం చేకూరుతుందని వివరించారు. ఈ సందర్భంగా తమ పోరాటంలో ఆఖరి వరకూ తమ డిమాండ్లపై నిలబడిన ఫిల్మ్‌ఫెడరేషన్ ఆఫ్ సౌత్ ఇండియా(ఎఫ్ఈఎఫ్ఎస్ఐ), దర్శకుడు ఆర్‌కే సెల్వమణి, ఇతర నిర్మాతలకు విశాల్ కృతజ్ఞతలు తెలిపారు.

మరోవైపు టీఎఫ్‌పీసీ సమ్మె వల్ల విడుదల వాయిదా పడిన సినిమాల కోసం ఓ కమిటీని నియమించనున్నట్లు తెలుస్తోంది. ఈ కమిటీ ఆయా సినిమాల విడుదలను ఖరారు చేస్తుందని తెలుస్తోంది. సర్వీస్ ప్రొవైడర్ల ఛార్జీలను వ్యతిరేకిస్తూ టీఎన్ఎఫ్‌సీ మార్చి 1న సమ్మెకు పిలుపునిచ్చింది. అనంతరం థియేటర్ల యజమానులు సైతం ప్రభుత్వం విధించిన స్థానిక పన్నులు, థియేటర్ సీట్ల లైసెన్సు పొడగింపు విధానాలకు నిరసనగా మార్చి 16 నుంచి సమ్మెలోకి దిగారు. సమ్మె కారణంగా తాము భారీ స్థాయిలో నష్టపోతామని తెలిసినా తమిళ చిత్ర పరిశ్రమ మొత్తం ఒక్కతాటిపై నిలిచి సమ్మెను కొనసాగించింది. అత్యంత ఎక్కువ కాలం సాగిన సమ్మెగా ఇది నిలిచిపోయింది. తమిళ నూతన సంవత్సరం రోజున సైతం కొత్త సినిమాలు విడుదల కాలేదు.

మరోవైపు కొన్ని సినిమాల షుటింగ్‌లకు మండలి అనుమతినివ్వడం వివాదాస్పదమైంది.

## నోట్లను ముద్రించే

### ప్రింటింగ్ ప్రెస్‌లు 24×7 పనిచేస్తున్నాయి

దిల్లీ: దేశంలోని కొన్ని ప్రాంతాల్లో కొన్ని రోజులుగా ఏటీఎంలు ఖాళీ అయిపోవడంతో నగదు కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో నగదు కొరతను నివారించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే డబ్బు నిల్వలు ఎక్కువగా ఉన్న రాష్ట్రాల నుంచి నగదు కొరత ఉన్న రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నారు. అలాగే నోట్లను ముద్రించేందుకు దేశంలోని నాలుగు ముద్రణాలయాలు 24 గంటలూ పనిచేస్తున్నాయని అధికారులు తెలిపారు. దాదాపు రూ.7వేల కోట్ల డిమాండ్‌ను చేరుకోవడం కోసం ఈ వారం ప్రారంభం నుంచి ప్రింటింగ్ ప్రెస్‌లలో ఖాళీ లేకుండా ముద్రిస్తూనే ఉన్నారని, 24స7 పనిచేస్తున్నారని వెల్లడించారు. రూ.500, రూ.200నోట్లను ఎక్కువగా ముద్రిస్తున్నట్లు తెలిపారు.

సాధారణంగా నోట్లను ముద్రించే నాలుగు ప్రింటింగ్ ప్రెస్‌లు రోజుకు 18 నుంచి 19 గంటలు పనిచేస్తాయని, 3 నుంచి 4 గంటలు విరామం ఉంటుందని వెల్లడించారు. అయితే ప్రస్తుతమున్న నగదు కొరత కారణంగా 24×7 పనిచేస్తున్నట్లు తెలిపారు. గతంలో పెద్ద నోట్ల రద్దు సమయంలో కూడా కొత్త కరెన్సీ నోట్లను ముద్రించేందుకు ప్రింటింగ్ ప్రెస్‌లు 24 గంటలు పనిచేశాయి. డబ్బు రొటేషన్ జరగట్లేదని, ప్రజలు విత్ డ్రా చేసిన డబ్బు తిరిగి డిపాజిట్ అవ్వట్లేదని అధికారులు చెప్తున్నారు. రూ.2వేల నోట్లను ప్రజలు తిరిగి బ్యాంకుల్లో జమ చేయడంలేదని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. నగదు కొరతను తీర్చేందుకు రూ.500నోట్ల ముద్రణను ఐదు రెట్లు పెంచారు.

## మాల్యాను భారత్‌కు రప్పించే ప్రయత్నాలు

- చట్టపరమైన వివాదాల్లో సహకరించుకోవాలి - బ్రిటన్ ప్రధానితో చర్చల్లో మోదీ

న్యూఢిల్లీ : బ్యాంకు రుణాలను ఎగ్గొట్టిన విజయ్ మాల్యాను తిరిగి భారతదేశానికి రప్పించేందుకు ప్రయత్నాలు ముమ్మరమైనట్లు విశ్వసనీయ సమాచారం. ప్రస్తుతం బ్రిటన్‌లో పర్యటిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆ దేశ ప్రధాన మంత్రి థెరేసా మేతో చర్చల సందర్భంగా విజయ్ మాల్యా గురించి ప్రస్తావించినట్లు తెలుస్తోంది. చట్టపరమైన వివాదాల్లో ఇరు దేశాలు సహకరించు కోవడంపై వీరిద్దరూ చర్చించినట్లు బ్రిటన్ పీఎం అధికార ప్రతినిధి ఒకరు చెప్పినట్లు ఓ ఆంగ్ల పత్రిక పేర్కొంది.

విజయ్ మాల్యా మనీలాండరింగ్ చేసినట్లు, బ్యాంకులను మోసగించినట్లు ఆరోపణలు నమోదయ్యాయి. ఈ కేసులపై సీబీఐ, ఈడీ దర్యాప్తు చేస్తున్నాయి.

## సీఎం దీక్షకు మద్దతుగా కోడెల సైకిల్ యాత్ర



నర్సారావుపేట: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం చేపట్టనున్న దీక్షకు సంఘీభావంగా శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు గురువారం సైకిల్ యాత్ర చేపట్టారు. నర్సారావుపేట పట్టణంలోని స్వగృహం నుంచి ఉదయం 8:45 గంటలకు సభాపతి స్వయంగా సైకిల్ తొక్కుతూ కోటప్పకొండకు బయలుదేరారు. సత్తెనపల్లి రోడ్, బైపాస్ రోడ్, పెద్ద చెరువు మెయిన్ రోడ్‌లో ఆయనకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనేక చోట్ల మహిళలు హారతులు పట్టారు. నాలుగు రోడ్ల కూడలి సెంటర్‌లో ముస్లింలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. స్పీకర్ సైకిల్ యాత్ర కోటప్పకొండవరకు కొనసాగనుంది.

**సైకిల్ యాత్రలో అపశ్రుతి.. కోడెలకు స్వల్ప గాయాలు**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపట్టబోయే దీక్షకు మద్దతుగా శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు చేపట్టిన సైకిల్ యాత్రలో అపశ్రుతి చోటుచేసుకుంది. గుంటూరు జిల్లా నరసరావుపేటలోని తన నివాసం నుంచి కోటప్పకొండకు ఈరోజు ఉదయం కోడెల సైకిల్‌పై బయలుదేరారు. మార్గమధ్యంలో అనేకచోట్ల నేతలు కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు. ఆయన సైకిల్ యాత్ర దిగ్విజయంగా కొనసాగుతున్న సమయంలో అపశ్రుతి చోటుచేసుకుంది. యలమంద వద్ద ఓ ద్విచక్రవాహనదారుడు అదుపుతప్పి స్పీకర్ సైకిల్‌ను ఢీకొట్టాడు. దీంతో ఆయన కింద పడిపోయారు. పక్కనే ఉన్న నేతలంతా కోడెలను వెంటనే పైకి లేపి సపర్యలు చేశారు. ఈ ఘటనలో ఆయనకు స్వల్ప గాయాలయ్యాయి. కొద్దిసేపు సేదదీరిన అనంతరం కోడెల ప్రసాదరావు తన యాత్రను తిరిగి కొనసాగించారు.

